


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.


సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 453 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 3 ఆగస్టు 2025 | వెల : 4/-


## ఆ అణుబాంబును పేల్చనివ్వండి



- రాహుల్‌కు రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్
- తనవద్ద అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ అన్నారు.
- గతంలో భూకంపం అంటూ హెచ్చరికలు చేశారు
- కానీ తర్వాత అది తుస్సుమంది

## దేవగౌడ మనవడికి జీవితఖైదు



- పని మనిషిపై అత్యాచార కేసులో బెంగళూరు ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే.
- ప్రజ్వల్‌కు జీవిత ఖైదుతో పాటు రూ. 5 లక్షలు జరిమానా
- బాధితురాలికి రూ.7 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.
- అత్యాచారం చేసి బెదిరించాడని గతేడాది మహిళ ఫిర్యాదు



## నేను రాజును కాను.. కావాలనుకోవడం లేదు

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలు..
- దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయింది
- 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది
- దాదాపు 70 నుంచి వంద స్థానాల్లో రిగ్గింగ్ జరిగి ఉండవచ్చు

# రాహూల్‌ని ప్రధానిగా చేసి చూపిస్తాం



- దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్
- భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయి
- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు 150 సీట్లు దాటకుండా చూస్తాం
- “ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి
- ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్.
- కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు
- సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు.

**దిల్లీ**

దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. “ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది. 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించట్లేదు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ - మిగతా3లో




## రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం!!

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం
- కనీస మద్దతు ధర అందించేందుకు రూ.16 లక్షల 35 వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్
- కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ..
- దేశంలోని ఎంపీలంతా సైకిళ్ల పంపిణీ గురించి వాకబు చేస్తున్నారు

**కరీంనగర్**

11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన మోదీ ప్రభుత్వం ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం. - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..

- ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది దర్శనం
- జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి
- పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి.
- ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని




# ఆ అణుబాంబును పేల్చనివ్వండి



ఇంటర్నెట్‌డెస్క్: ఎన్నికల సంఘం, భాజపాపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన తీవ్రవ్యాఖ్యలపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఆ అణుబాంబును పేల్చనివ్వండని వ్యాఖ్యానించారు. "తనవద్ద అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ అన్నారు. అయితే ఆయన దానిని వెంటనే పేల్చాలి. అది పేలేటప్పుడు దానివల్ల తనకు హాని కలగకుండా చూసుకోవాలి. గతంలో భూకంపం అంటూ హెచ్చరికలు చేశారు. కానీ తర్వాత అది తుస్సుమంది" అని కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగబద్ధమైన సంస్థ (ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి)పై ఇలాంటి ప్రకటనలు చేయడం ప్రతిపక్ష నేతకు తగదని మండిపడ్డారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ నేడు విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటం బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు" అని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. మరో సందర్భంలో దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని రాహుల్ అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. మరో 15 సీట్లు రాకపోయుంటే మోదీ ప్రధాని కాకపోయేవారని పేర్కొన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# దేవగౌడ మనవడికి జీవితఖైదు



**బెంగళూరు:** లైంగిక దాడి కేసులో కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. పని మనిషిపై అత్యాచార కేసులో బెంగళూరు ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ కేసులో శనివారం శిక్షను ఖరారు చేసింది. ప్రజ్వల్‌కు జీవిత ఖైదుతో పాటు రూ. 5 లక్షలు జరిమానాను కోర్టు విధించింది. అలాగే.. బాధితురాలికి రూ.7 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. అత్యాచారం చేసి బెదిరించాడని గతేడాది మహిళ ఫిర్యాదు చేసింది. 26 మంది సాక్షులను విచారించిన కోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజ్వల్ రేవణ్ణ మాజీ ప్రధాని దేవగౌడ మనవడు. మాజీ మంత్రి రేవణ్ణ తనయుడు. 2019లో హసన్ నుంచి జేడీఎస్ తరఫున లోక్‌సభ ఎంపీగా నెగ్గారు. కిందటి ఏడాది లోక్‌సభ ఎన్నికల ముందు వెలుగు చూసిన హసన్ సెక్స్ స్కాండల్ దేశవ్యాప్తంగా దుమారం రేపింది. 2021 కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో తన ఫామ్‌హౌజ్‌లో పని చేసే మహిళపై(48) మూడుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ ఘాతుకాన్ని వీడియో తీసి ఆమెను బెదిరించాడన్నది ఈ కేసు. ప్రజ్వల్ రేవణ్ణ.. మాజీ ప్రధాని దేవగౌడ మనవడు. మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ తనయుడు. 2015లో జేడీఎస్‌లో చేరి.. 2019 ఎన్నికల్లో హసన్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆ దఫా పార్లమెంట్‌లో.. మూడో అత్యంత పిన్నవయసున్న ఎంపీగా ఘనత సాధించాడు. అయితే 2023లో అఫిడవిట్‌లో లోపాల కారణంగా(రూ.24 కోట్ల లెక్కను చూపించకపోవడం) కర్ణాటక హైకోర్టు ఆయన ఎంపీ ఎన్నికల చెల్లదంటూ తీర్పు ఇచ్చింది. లైంగిక దాడి కేసు నేపథ్యంలో జేడీఎస్ ఆయన్ని సస్పెండ్ చేసింది. పని మనిషిపై అత్యాచారం ఘటన మాత్రమే కాదు.. ప్రజ్వల్‌పై అశ్లీల వీడియోల కేసులు నమోదు అయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ వీడియోలు వెలుగులోకి రావడం కలకలం రేపింది. హసన్‌లోని ఫామ్‌హౌజ్ నుంచి 2,900 వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోవడం తీవ్రకలకలం రేపింది. ఇందుకుగానూ ప్రజ్వల్‌పై మూడు కేసులు నమోదు కాగా.. వాటిని సీఐడీ ఆధ్వర్యంలో సిట్ విచారణ జరుపుతోంది. ఇందులో స్వయంగా ప్రజ్వల్ చాలావరకు వీడియోలను చిత్రీకరించినట్లు అభియోగాల్లో దర్యాప్తు అధికారులు పేర్కొనడం గమనార్హం.

# నేను రాజును కాను.. కావాలనుకోవడం లేదు..



కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం యాన్యువల్ లీగల్ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాహుల్ ప్రసంగం సభలో ఆయన మద్దతుదారులు నినదించారు. 'ఇస్ దేశ్ కా రాజా కైసా హో.. రాహుల్ గాంధీ జైసా హో' అని పలువురు నినదించగా దానికి రాహుల్ గాంధీ స్పందిస్తూ.. తాను రాజును కాదని.. కావాలని అనుకోవడం లేదన్నారు. అయినా పలువురు అలాగే నినాదాలు చేశారు. తాను రాజుగా మారాలని కూడా కోరుకోవడం లేదని.. తాను రాజును వ్యతిరేకిస్తున్నానని.. నేను ఆ భావనకు కూడా వ్యతిరేకినన్నారు. రాహుల్ గాంధీ గతంలో ప్రధానిని ఉద్దేశించి 'రాజు'గా అభివర్ణిస్తూ ప్రజల గొంతుక వినడం లేదంటూ ఆరోపించారు.

'రాజ్యాంగ సవాళ్లు : దృక్కోణాలు, మార్గాలు' అనే థీమ్ వనివారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో లీగల్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి విమర్శలు గుప్పించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయిందని మండిపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని.. దాదాపు 70 నుంచి వంద స్థానాల్లో రిగ్గింగ్ జరిగి ఉండవచ్చన్నారు. ఒకవేళ 15 సీట్లలోనే రిగ్గింగ్ జరిగి ఉంటే మోదీకి ప్రధానిగా అవకాశమే లభించేది కాదన్నారు. స్వల్ప మెజారిటీతో మోదీ ప్రధాని పీఠాన్ని అలంకరించారన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంకా తక్కువగా సీట్లు వచ్చి ఉంటే ఆయన ప్రధాని పీఠం వరకు వెళ్లేవారు కాదన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఒక అసెంబ్లీ స్థానంలో ఉన్న ఓటర్ల ఫొటోలు, పేర్లను తమ పార్టీ తనిఖీ చేయగా మొత్తం 6.5 లక్షల ఓటర్లలోని 1.5 లక్షలలో ఓటర్లు నకిలీయేనని తేలిందని రాహుల్ తెలిపారు. ఈ సమాచారాన్ని కాంగ్రెస్ విడుదల చేశాక ఎన్నికల వ్యవస్థలో ప్రకంపనలు రావడాన్ని అందరూ చూస్తారన్నారు. ఆటం బాంబులా కుదిపేస్తుందన్న ఆయన.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం కొందరి హస్తాల్లోకి వెళ్లిపోయిందని, దాని ఉనికే ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. గతంలో తగిన సాక్ష్యాధారాలు లేక ఈ అంశంపై మాట్లాడలేకపోయేవాడినన్నారు. తమ చేతలో ప్రస్తుతం వందశాతం సాక్ష్యాలు ఉన్నాయని.. అదే ధీమాతో ప్రస్తుతం మాట్లాడుతున్నానన్నారు. తాను లోక్‌సభ ఎన్నికల రిగ్గింగ్‌కు సంబంధించిన ఆధారాలను చూపిస్తే, కొందరు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారని.. అదెలా సాధ్యమైందని ప్రశ్నిస్తున్నారన్నారు. కానీ, అది సాధ్యమేనని.. నిజంగానే జరుగుతోందన్నారు. 2014 నుంచే తనకు అనుమానంగా ఉందన్నారు. అప్పటి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల విషయంలోనూ సందేహాలు ఉన్నాయన్నారు. పూర్తిగా మెజారిటీతో కొందరికి వచ్చినా ఏకపక్ష విజయాలు తనలో అనుమానాలు పెంచాయన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనైతే కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ సీటు రాలేదని.. ఆయా ఆ ఫలితాలు తనను ఆశ్చర్యపరిచాయన్నారు.

## 'ఆపరేషన్ అఖల్'లో ఉగ్రవాది హతం



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాక్ ఉగ్రవాదల ఏరివేతకు భారత్ నడుంబిగించింది. తాజాగా కుల్గామ్ జిల్లాలో ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఉగ్రవాది మృతి చెందాడని రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఉగ్రవాదులకు సంబంధించి అందిన నిఘా వర్గాల సమాచారం ఆధారంగా దక్షిణ కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే ఒక ఉగ్రవాది హతమయ్యాడని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. రాత్రిపూట అడపాదడపా కాల్పులు కొనసాగాయని, అప్రమత్తమైన దళాలు దాడులను కొనసాగిస్తూ, ఉగ్రవాదులకు ఉచ్చు బిగించాయి. ఇప్పటివరకు భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయని భారత సైన్యంలోని చినార్ కార్ప్స్ 'ఆపరేషన్ అఖల్'కు సంబంధించిన తాజా విజయాన్ని వెల్లడించింది. కుల్గామ్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికికి సంబంధించిన నిఘా సమాచారం అందిన వెంటనే భద్రతా దళాలు తమ ఆపరేషన్ ప్రారంభించాయి. అడవుల్లో దాక్కున్న ఉగ్రవాదులపై కాల్పులు జరిపాయి. జమ్మూలోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) సమీపంలో దీనికి ముందు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు చొరబాటు యత్నంలో హతమయ్యారు. ఈ ఘటన అనంతరం దేగ్వార్ సెక్టార్‌లోని కల్సియన్-గుల్పూర్ ప్రాంతంలో తాజా ఆపరేషన్ ప్రారంభమైంది. 'ఆపరేషన్ మహాదేవ్'లో భారత సైనిక దళాలు జూలై 28న శ్రీనగర్ శివార్లలోని హర్వాన్ సమీపంలోని లిద్వాస్ అడవిలో ముగ్గురు పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టాయి.

## పారిశ్రామికవేత్తలపై దాదాగిరి..
## అభివృద్ధికి అడ్డంకిగా మారుతోంది: సీఎం ఫడ్నవీస్



ముంబై: మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పారిశ్రామికవేత్తలపై దాదాగిరి పెరుగుతున్నదని అన్నారు. దీంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నదని ఆరోపించారు. పూణే మెట్రోపాలిటన్ రీజియన్ గ్రోత్ హబ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. పుణే అభివృద్ధికి 'దాదాగిరి' అతిపెద్ద అడ్డంకి అని అన్నారు. పరిశ్రమలపై ఒత్తిడి తీసుకురావడానికి లేదా కాంట్రాక్టులు ఇవ్వడానికి కొన్ని శక్తులు దాదాగిరి, బెదిరింపు వంటి చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. 'నేడు, కొంతమంది తాము సిఫార్సు చేసిన అభ్యర్థులను నియమించుకోవాలని, తమ నుంచి ముడి పదార్థాలను కొనుగోలు చేయాలని, తమ వారికి మాత్రమే కాంట్రాక్టులను కేటాయించాలని పరిశ్రమలపై ఒత్తిడి చేస్తున్నారు. ఈ రకమైన జోక్యం పూణే పురోగతికి ప్రధాన అడ్డంకిగా మారింది' అని అన్నారు. కాగా, ఈ బెదిరింపు మనస్తత్వాన్ని నిర్మూలించకపోతే, మహారాష్ట్రలో రెండవ అతిపెద్ద నగరం, దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలలో ఒకటైన పూణే దాని నిజమైన అభివృద్ధి సామర్థ్యాన్ని సాధించలేదని ఫడ్నవీస్ తెలిపారు. పెట్టుబడిదారుల స్వేచ్ఛ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ స్థాయిలో ఇబ్బంది లేని వాతావరణాన్ని నిర్ధారించడం సరిపోదని అన్నారు. విస్తృత సామాజిక, రాజకీయ, పర్యావరణ వ్యవస్థలన్నీ వ్యాపారాలకు అనుకూలంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే స్థానికంగా రాజకీయ బలం ఉన్న ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం లేదా ఎంఎన్ఎస్ దాడుల గురించి ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారా అన్నది అర్థం కాలేదు.

## 8 పెళ్లిళ్లు పూర్తి... 9 మ్యారేజ్ బ్రేక్

**ముంబై :** పెళ్లికాని దనవంతులే ఆమె టార్గెట్, మ్యాట్రిమోనీ, షాదీడాట్‌కామ్ వంటి వెబ్‌సైట్ల నుంచి ధనికులైన పెళ్లికాని వ్యక్తుల వివరాలు సేకరించి వాళ్లకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో రిక్వెస్ట్‌లు పెట్టి వారితో పరిచయం పెంచుకుంటుంది. అలా వాళ్లతో మెల్లగా మాటలు కలిపి తన మాయలోకి దించుతుంది. కొన్ని సమస్యల కారణంగా తన భర్తలో విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, తన కు ఒక బిడ్డ ఉందని చెప్పి వాళ్లకు మానసికంగా దగ్గరవుతుంది. ఇలానే వాళ్లను ప్రేమలోకి దించి దాన్ని పెళ్లి వరకు తీసుకెళ్తుంది. ఇలానే దాదాపు 8 మందిని పెళ్లాడింది. తొమ్మిదో పెళ్లి కోసం సిద్ధమవుతూ పోలీసులకు చిక్కింది. ఈ ఘటన మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్‌కు చెందిన సమీరా ఫాతిమా అనే ఈ మహిళ మొదట్లో ఉపాధ్యాయిగా పనిచేస్తూ జీవనం సాగించేది. ఈజీ మనీ ఫాస్ట్ లైఫ్‌కు అలవాటు పడిన ఈమే సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు ఈ అక్రమ మార్గాలను ఎంచుకుంది. అనుకున్న ప్రకారం పెళ్లికాని ధనవంతులకు వలవేసి వాళ్లను పెళ్లి చేసుకొని కొన్ని రోజులు కాపురం చేశాక.. పథకం ప్రకారం తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. అందుకు పెళ్లి చేసుకున్న వ్యక్తులు నిరాకరిస్తే వాళ్లను బెదిరించేందుకు ఈమెకు ఒక గ్యాంగ్ కూడా ఉంది. ఇలా ఇప్పటి వరకు సుమారు 8 మందిని పెళ్లాడి వాళ్ల నుంచి డబ్బులు కాజేసింది.అయితే ఇలా మోసపోయిన ఆమె మాజీ భర్త ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదురు మహిళ తన నుంచి రూ.50లక్షలు బెదిరించి బలవంతంగా వసూలు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో ఆమె అసలు భాగోతం బయటపడింది. దీంతో ఈ గత జులై 29వ తేదీన ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా...

**లక్నో :** భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.ఖ

## మహాదేవుని ఆశీస్సులతో 'పహల్గామ్'పై ప్రతీకారం



**వారణాసి:** 'ఆ మహాదేవుని ఆశీస్సులతో పహల్గామ్ దాడిపై ప్రతీకారం తీర్చుకున్నాం. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాశివుని పాదాలకు అంకితమిస్తున్నాను' అని ప్రధాని మోదీ వారణాసి పర్యటనలో పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యాటకం, పట్టణాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం తదితర కీలక రంగాల విస్తరణకు ఉద్దేశించిన ప్రాజెక్టులను యూపీలోని వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. శనివారం ఉదయం 11 గంటలకు ప్రదాని మోదీ వారణాసిలో అడుగుపెట్టారు. అనంతరం దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ 'ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చాను. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్‌లో ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు దారుణంగా హత్యకు గురయ్యారు. బాధిత కుటుంబాల వేదన నా హృదయాన్ని ద్రవింపజేసింది. బాధిత కుటుంబాలకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని నేను కాశీ విశ్వనాథుణ్ణి ప్రార్థించాను' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని.. కిసాన్ సమ్మాన్ నిధి 20వ వాయిదాను 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు. దాదాపు రూ.2200 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఉత్తరప్రదేశ్ చేరుకున్న ప్రధాని మోదీని సీఎం యోగి ఆదిత్యనాథ్ సత్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పదవిలో ఉంటూ వారణాసిని 51వ సారి సందర్శించారు. ఆయన నగరంలో దాదాపు మూడు గంటల పాటు ఉండనున్నారు. కిసాన్ నిధిని ప్రదాని మోదీ వారణాసి నుండి రైతులకు పంపిణీ చేయడం ఇది రెండవసారి. ఈరోజు ప్రధాని మోదీ రామ్‌కుండ్, మందాకిని, శంకుల్ధార, ఇతర ప్రాంతాలతో సహా వివిధ కుండ్‌లలో నీటి శుద్ధి, నిర్వహణ పనులకు పునాది రాయి వేయనున్నారు. జల్ జీవన్ మిషన్ కింద 47 గ్రామీణ తాగునీటి పథకాలను ప్రారంభించనున్నారు. 'కాశీ సంసద్ ప్రతియోగిత' కింద స్కెచింగ్ పోటీ, పెయింటింగ్ పోటీ, ఫోటోగ్రఫీ పోటీ పోటీల కోసం రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. పండిట్ మదన్ మోహన్ మాలవ్య క్యాన్సర్ సెంటర్, హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్‌లో రోబోటిక్ సర్జరీ సెంటర్‌లకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని మోదీ ఈ పర్యటనకు ముందు ట్విట్టర్‌లో 'ఆగస్టు 2వ తేదీ కాశీలోని నా కుటుంబ సభ్యులకు చాలా ప్రత్యేకమైన రోజు. రేపు ఉదయం 11 గంటలకు, విద్య, ఆరోగ్యం, క్రీడలు, పర్యాటకం, కనెక్టివిటీకి సంబంధించిన పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నాను. అలాగే పీఎం పీఎం కిసాన్ పథకం 20వ విడత నిధులను విడుదల చేయనున్నాను' అని పేర్కొన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..

రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను ఆగస్టు 3 వరకూ నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి శుక్రవారం ప్రకటించారు. పహల్గాం, బల్తాల్ ఉంగా భక్తులను అనుమతించట్లేదని వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారికి నిర్వహణ అవసరం కావడంతో ఆ మార్గాన్ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది జులై 2న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు సాగనుంది. ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగియనుంది. యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది మంచు లింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# రాహుల్‌ని ప్రధానిగా చేసి చూపిస్తాం

-మొదటిపేజీ తరువాయి

కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు

**రాహుల్ కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు**

2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భాగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాడతారు. భాజపాకు 150 సీట్లు దాటకుండా చూస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

రాహూల్‌ని ప్రధానిగా చేసి చూపిస్తాం

రాహుల్ గాంధీ గారిని భారత ప్రధాని చేయాలన్న లక్ష్యంతో, ఈ దేశాన్ని సామాజిక న్యాయ మార్గంలో నడిపించాలన్న సంకల్పంతో, మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రారంభమైన పార్టీ కాంగ్రెస్? ఈరోజు ఈ దేశంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర అన్ని రాజకీయ పార్టీలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతే ప్రారంభమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ప్రారంభమైన పార్టీ. ఈ దేశానికి స్వాతంత్ర్యం అందించిన పార్టీ కాంగ్రెస్. ఇతర రాజకీయ పార్టీలలా కాదు. ఇతర రాజకీయ పార్టీలు ఎన్నికలొస్తే పోటీ చేయడం, గెలిస్తే పదవిలో కూర్చోవడం, ఓడిపోతే ఇంట్లో కూర్చోవడం అలవాటైపోయిందన్నారు. బీజేపీ నుంచి మొదలుకొని చాలా విపక్ష పార్టీలు ఇలాగే వ్యవహరిస్తున్నాయి. ఓడిపోయాక ప్రజల మధ్యకు రావడం లేదు?. గెలిచినప్పుడే కనిపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజల కోసం పని చేసే రాజకీయ పార్టీగా నిలుస్తోందన్నారు. ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలనే ప్రయత్నం చేస్తోంది. గత 11 ఏళ్లుగా సామాజిక న్యాయం గురించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదన్నారు. కొందరు బీజేపీ నాయకులు తరచూ మాట్లాడుతుంటారు. "కాంగ్రెస్ పార్టీ చేసిందేమిటి?" నేను ఈ బీజేపీ నాయకులకు గుర్తు చేయాలనుకుంటున్నా? కాంగ్రెస్ పార్టీ పోరాటం ద్వారానే 41 కోట్ల భారతీయుల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. దేశం ఒకప్పుడు ఉగ్రవాద ప్రమాదాల్లో చిక్కినప్పుడు, పక్కనున్న పాకిస్తాన్ నుండి ముప్పు వచ్చినప్పుడు, ఇందిరా గాంధీ ధైర్యంగా యుద్ధాన్ని ప్రకటించారన్నారు. పాకిస్తాన్‌ను ఓడించి, ఆ దేశాన్ని రెండు భాగాలుగా విడదీసి, ఆ యుద్ధాన్ని జయించి, కాళీమాత గౌరవాన్ని నిలబెట్టారు. మూడోసారి ఉగ్రవాదుల చేతిలో దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు, రాజీవ్ గాంధీ గారు తన ప్రాణాలను త్యాగం చేసి, దేశాన్ని రక్షించారన్నారు. అయినా కూడా "గాంధీ కుటుంబం దేశం కోసం ఏం చేసింది?" అన్న ప్రశ్నను ఎప్పుడూ లేపుతూనే ఉంటారని విమర్శించారు. ఈ దేశం కోసం మహాత్మా గాంధీ గారు, ఇందిరా గాంధీ గారు, రాజీవ్ గాంధీ గారు ప్రాణత్యాగం చేశారు. ప్రధాని పదవిని త్యాగం చేసి ఆర్థిక నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారిని భారత ప్రధాని చేయడం ద్వారా ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్ ఎదగడంలో సహకారాన్ని సోనియా అందించారన్నారు. తర్వాత రాష్ట్రపతి పదవిని చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ సోనియా గాంధీ గారు దాన్నీ తిరస్కరించారు. , రాహుల్ గాంధీ గారి గురించి బీజేపీ నాయకులు ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు. కానీ ఆయన చేసిన త్యాగం వాళ్లకు అర్థం కాదన్నారు. రాహుల్ గాంధీ కావాలనుకుంటే 2009 లోనే కేంద్ర మంత్రి అయి ఉండేవారు. ప్రధాని కూడా అయి ఉండేవారు. కానీ వారు ఆ పదవులకు దూరంగా ఉన్నారన్నారు. ఆ అవకాశాన్ని పార్టీ పెద్దలకి ఇచ్చి, తాను మాత్రం కేవలం ఒక కార్యకర్తగా ప్రజల కోసం పనిచేస్తున్నారు.

**పదవిని వదలడానికి సిద్ధంగా లేని మోదీ**

నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఈ రోజు వరకూ, బీజేపీ నేతలు, ఆర్ఎస్ఎస్ కుటుంబం కూడా పదవి నుంచి మోదీ ని తప్పించడానికి ప్రయత్నాలు జరిగాయి. కానీ మోదీ గారు పదవిని వదలడానికి ఏ సందర్భంలోనూ సిద్ధంగా లేరన్నారు. రెండు నెలల క్రితం నేను మోహన్ భగవత్ ..75 ఏళ్లు దాటిన వారు రిటైర్ కావాలన్నారు. మోదీ మాత్రం తన పదవిని వదిలి కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు. మోదీ ని గద్దె దించడమే రాహుల్ గాంధీ లక్ష్యం. ఇది రాబోయే ఎన్నికల్లో జరగబోతోందన్నారు. సంఘ్ కుటుంబం చేయలేకపోయిన పనిని, అటల్ బిహారీ వాజ్‌పేయి చేయలేకపోయిన పనిని, రాహుల్ గాంధీ చేసి చూపిస్తారన్నారు రాహుల్ గాంధీ నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీకి 150 సీట్లు దాటకుండా తగిన గుణపాఠం చెప్పే బాధ్యతను మేము తీసుకుంటామని ప్రకటించారు.

# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం!!

-మొదటిపేజీ తరువాయి

కనీస మద్దతు ధర అందించేందుకు రూ.16 లక్షల 35 వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ..టెన్త్ బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు యత్నిస్తాసైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్త ప్రచారం లభిస్తోంది. దేశంలోని ఎంపీలంతా సైకిళ్ల పంపిణీ గురించి వాకబు చేస్తున్నారుప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింత కృషి చేస్తా. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. చొప్పదండిలో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరిట గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఇప్పటివరకు 30 లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో రూ.13 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కిసాన్ ఉత్సవ్



దివస్ కార్యక్రమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి నుంచిప్రధాని నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని వర్చువల్ గా బండి సంజయ్ తిలకించారు. అనంతరం మోదీ బటన్ నొక్కి20వ విడత కిసాన్ సమ్మాన్ నిధులను దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడారు.కరీంనగర్ జిల్లాలో లక్షా 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో రూ.36 కోట్ల 26 లక్షల 10 వేలను.. ఒక్క చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్లలో రూ.92 లక్షల 24 వేలను జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈరోజు కాశీ విశ్వనాథుడి ప్రసాదంగా కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును రైతులకు అందజేయడం గొప్ప కార్యక్రమం. ప్రపంచంలోనే ఇంత పెద్ద గొప్ప స్కీం మరొకటి లేదు. దళారులు, పైరవీలతో పనిలేకుండా నేరుగా ఏటా రూ.6 వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొలిసారి 2019 ఫిబ్రవరిలో ఈ మహోత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని.. అప్పటినుంచి ఇప్పటివరకు ఇబ్బందులు ఎదురైనా క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులను జమ చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 19వ విడతలుగా ఈ స్కీం కింద రూ.3 లక్షల 69 వేల 561 కోట్లను రైతుల అకౌంట్లలో జమ చేశామని.. 20వ విడత కింద ఈరోజు మరో 20 వేల 834 కోట్ల రూపాయలను 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. గత 19 దఫాలుగా ఒక్క తెలంగాణ రైతాంగానికి 13 వేల 8 కోట్ల 29 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈరోజు మరో రూ.620 కోట్లను జమ చేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలు, ఓట్లతో సంబంధం లేకుండా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. రష్యా ,ఉక్రెయిన్ యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాల కారణంగాఅంతర్జాతీయ మార్కెట్లలో యూరియా ధరలు పెరిగినా.. మన దేశ రైతులపై భారం పడకుండా మోడీ ప్రభుత్వం తక్కువ ధరలకే ఎరువులు పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు.ఎరువుల సబ్సిడీ పేరుతో ఒక్కో ఎకరాకు 18 వేల చొప్పున.. 5 ఎకరాలున్న రైతుకు ఒక్క సీజన్ కే 90 వేల రూపాయలు ఆదా అవుతున్నాయని పేర్కొన్నారు పంటలకు మద్దతు ధర అంది స్తున్నాం.మోదీ ప్రభుత్వం 11ఏళ్లలో వడ్లు, గోధుమలుసహా రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర అందించేందుకు16 లక్షల 35 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసింది. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్ల కొనుగోలు కోసం లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. యూపీఏ హయాంలో క్వింటాలు వడ్లకు కనీస మద్దతు ధర 1310 రూపాయలుంటే, మోదీ పాలనలో నేడు 2300 రూపాయలకు పైగా ఇస్తున్నామని కేంద్రమంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రిని పలువురు సన్మానించారు అనంతరం పలువురు విద్యార్థులు కేంద్రమంత్రికి రాఖీలు కట్టారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21



పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలుస్తోంది. నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

## 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

-మొదటిపేజీ తరువాయి

తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు %-% రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు %-% గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. "ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయిననూ పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు. కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం%ొ% ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## పార్లమెంట్ సాక్షిగా తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయం

**హైదరాబాద్ :** పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ కి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాకి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలోకూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లేఖలో కోరారు.

## మండల మాజీ కోఆప్షన్ మెంబర్ లాయక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**శివంపేట,ఆగస్టు02**





**(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన శివంపేట మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి లాయక్ ను గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకున్నందున ఆయన స్వగృహంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ధైర్యంగా ఉండాలని కార్యకర్తలకు నాయకులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని ఆమె తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడూరు యాద గౌడ్,మర్రి మహేందర్ రెడ్డి,సర్పంచులు ఏనుగు అశోక్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,బాబురావు దొంతి ఎంపీటీసీ కుమార్,హరి ప్రసాద్ నల్ల రాములు,కోదాస్ స్వామి,బిక్షపతి నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయిముద్దీ,సత్యం గౌడ్,మహమ్మద్ శ్రీకాంత్ రెడ్డి,లక్ష్మీ నరసయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**30సంవత్సరాల తర్వాత కలుసుకోనున్న శివరాంపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు..**

**రాజేంద్రనగర్,జూన్ 22(సూర్యరేఖ)**




శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994- 95వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల 03వ తేదీ ఆదివారం అత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనం పాఠశాల వేదికగా కానున్నది.తమకు అనాడు పాఠాలు చెప్పిన గురువులు,ప్రస్తుత చదువు చెప్తున్నా గురువులను ఆహ్వానించారు.30 సంవత్సరాల తర్వాత ఒకే వేధిక పై శివరాంపల్లిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కలుసుకుంటున్నారు.తమ అనుభూతులను,మధురానుభావాలను చెప్పుకుని సంతోషించడానికి వేదిక కానున్నది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశ ఏర్పాటు కమీటి మాట్లాడుతూ. తల్లిదండ్రులు,గురువులు, స్నేహితులతో గడిపిన మధుర అనుభవాన్ని మన జీవితంలోకి వెలుగు తెచ్చిన ప్రతి ఒక్క గురువుకి ప్రత్యేక ఆహ్వానం అని తెలిపారు.ఆదివారం నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరు ఆ చిన్న నాటి ఉత్సాహం..ఏ మాత్రం తగ్గకుండా పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు.

# రక్షణ చర్యల వైఫల్యంతోనే గని ప్రమాదంలో కార్మికుడు మృతి

**యజమాన్యం తీరుపై మండిపడ్డ కార్మిక సంఘాలు**
**కేకే 5 గనిపై పలు సంఘాల ఆందోళనలు**

**మందమర్రి,ఆగస్టు02(సూర్యరేఖ)** సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తిపై చూపెట్టిన శ్రద్ధ కార్మికుల రక్షణ చర్యలపై చూపెట్టకపోవడం మూలంగానే కేకే5 గనిలో జరిగిన ప్రమాదంలో శ్రావణ్ అనే యాక్టింగ్ ఎస్డీల్ ఆపరేటర్ మృతి చెందాడని కార్మిక సంఘాల నాయకులు తుమ్మల రాజారెడ్డి (సీఐటీయు) వాసిరెడ్డి సీతారామయ్య (ఏఐటీయూసీ)లు మండిపడ్డారు.ఏరియాలోని కెకె 5 గని ప్రమాదంలో కార్మికుడు రాసపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందగా అధికారుల నిర్లక్ష్యం మూలంగానే గని ప్రమాదం చోటుచేసు కుందని కార్మిక సంఘాల నాయకులు శనివారం గనిపై ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు తుమ్మల రాజారెడ్డి, వాసిరెడ్డి సీతారామయ్యలు మాట్లాడారు.గనుల్లోని పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ చర్యలు మెరుగుపరచాల్సి ఉన్నప్పటికీ యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బొగ్గు ఉత్పత్తిపైనే దృష్టి సారిస్తుందని ఫలితంగా గనుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.గనిలో బొగ్గు ఉత్పత్తి మెరుగు పరిచేందుకు ఎస్డీఎల్ మిషన్ల పనిగంటలు పెంచుతున్నారే తప్ప అధునాతన ఎస్డీఎల్ మిషన్లను ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు.పనిచేయని ఎస్డిఎల్ మిషన్ల ద్వారా కార్మికులతో విధులు నిర్వహించడం మూలంగానే ప్రమాదం జరిగి కార్మికుడు మృత్యువాత పడ్డాడని వారు ఆందోళన వ్యక్తం చేశారు.గనుల్లోని పని ప్రదేశాల్లో రక్షణ చర్యలలో భాగంగా ప్రథమ చికిత్స కిట్ బాక్సులు,స్ట్రక్చర్ అందుబాటులో ఉంచడంతో పాటు ఏరియా డిస్పెన్సరీలలో స్పెషలిస్ట్ వైద్యులను నియమించాల్సి ఉన్నప్పటికీ



యజమాన్యం పట్టించుకోకుండా కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే దృష్టి సారిస్తూ కార్మికుల ప్రాణాలు బలిగొంటుందని వారు యజమాన్యం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గని ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు చేపట్టి రక్షణ చర్యలు మెరుగుపరిచి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.మృతుని కుటుంబానికి ఎక్స్ గ్రేషియాతో పాటు అన్ని ప్రయోజనాలు కల్పిస్తూ కుటుంబసభ్యుల్లో ఒకరికి సూటబుల్ ఉద్యోగం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు సలెంద్ర సత్యనారాయణ,కంది శ్రీనివాస్ సిఐటియు నాయకులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్,టీబీజీకేఎస్ నాయకులు జే.రవీందర్,ఓ రాజశేఖర్ ఐఎన్టీయూసీ నాయకులు నరేందర్ మిట్ట సూర్యనారాయణలు పాల్గొన్నారు.

**గనిని సందర్శించిన మంత్రి వివేక్**

ఏరియాలోని కేకే 5 గని ప్రమాదంలో కార్మికుడు రాసపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకొన్న మంత్రి వివేక్



ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును అధికారులు తోటి కార్మికులను అడిగి తెలుసుకున్నారు.గనిలో రక్షణ చర్యల ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని,ఏరియా జీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేలా చర్యలు చేపట్టాలని సింగరేణి అధికా రులను ఆదేశించారు.సంస్థకు లాభాలే కాదు కార్మికులు ప్రాణాలు ముఖ్యమని స్పష్టం చేశారు. గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి,సింగరేణి ఉన్నతాధికారులతో కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రక్షణ చర్యలు కట్టుదిట్టంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. అనంతరం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.మృతుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటుగా సింగరేణి సంస్థ నుంచి అన్ని బెనిఫిట్స్ త్వరగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.మంత్రి వెంట ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోగాలకు ప్రమాదకరంగా మారిన చెట్లు

**కార్బన్డయాక్సైడ్ ఉత్పత్తి చేసే మొక్కలు..**
**మంచి చెడు తెలుసుకోలేని స్థితిలో అధికార వర్గం,,,,**
**గుడ్డిగా అనామిక చెట్లను విష హర మొక్కలను నాటుతున్నారు,,,,,,**
**ప్రజల ఆరోగ్యానికి తూట్లు పట్టించుకోని అధికారులు,,,,**

**రామాయంపేట,ఆగస్టు02(సూర్య రేఖ)** గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పరిసరాల్లో ఉండే వేప,రాగి,మర్రి మొక్కలు లాంటివి కాకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాల ద్వారా అనేక రకాల మొక్కలను ప్రభుత్వము అధికారులు పట్టణ ప్రాంతాల్లో పల్లె ప్రాంతాల్లో కూడా రోడ్ల మధ్యలో నాటడం జరిగింది.రాక్షస రాజులైన ప్రజలకు ఆరోగ్యాన్ని ఫలాలనిచ్చే వృక్షాలను నాటినట్లు మనకు పురాణాలు ఇతిహాసాలు తెలుపుతాయి కనీసం ఆ చెట్టు పూర్వత్వాలు తెలుసుకోకుండా చెట్టును నాటడం అవివేకం.గత 50 సంవత్సరాల క్రితం కూడా మన చుట్టూ మొక్కల రూపంలో విరివిగా కనిపించే నక్షత్ర,వయ్యారి భామ అనే పేరుతో పిలిచే ఈ మొక్క 1960లో భారతదేశానికి అమెరికా వారు గోధుమ రవ్వ విద్యార్థులకు అందించడానికి పంపించినప్పుడు అందులో కలుపు మొక్కగా వచ్చి శనివారం మన పరిసరాల్లో పుప్పటితో శ్వాస సంబంధమైన వ్యాధులు విషపూరితమైన వాతావరణం ఏర్పరుస్తుంది.ఈ పర్యావరణ శాస్త్రజ్ఞులు ఎంతగా చెప్పినా ఇప్పటివరకు పట్టించుకోలేదు వీటి వల్ల



పెంపుడు జంతువులకు మానవులకు కూడా శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయని తెలిపిన అధికారులు అధికార నాయకులు ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.అదేవిధంగా గత ప్రభుత్వంలో హరితహారం పేరుపై పరిసరా కానీ పెట్టకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాలతో అనేక రకాల పువ్వులు పూసి తొందరగా పెరిగే చెట్లను పట్టణాలలో పల్లెల్లో రోడ్ల మధ్యలో నాటించడమే కాకుండా అధికారికంగా దానికి నీరు పోసి నాటి స్థానిక సంస్థలు ఎంతో ప్రయాసతో పెంచుకున్నారు.ఈ మధ్యకాలంలో కోనో కార్పస్ ఇవి విదేశాల్లో ఎంతో విషపూరిత వల్ల భారతదేశానికి విత్తనాలు వేసి ఇక్కడ ప్రజలను విషపూరితనం చేస్తున్నారు.తెలువదని కాదు మనం ఒక పదార్థాన్ని తీసుకునేటప్పుడు సామాన్య మానవుడు కూడా దాని గురించి తెలుసుకొని మంచిదైతే వాడుకుంటాడు లేకుంటే వదిలేస్తాడు వృక్ష వ్యవసాయ శాస్త్రవేత్తలు విశ్వరూక్షాలు ఆరోగ్య వృక్షాలను తెలియకపోవడం విచారకరం.దీనిపై ఎన్నోసార్లు వార్త పత్రికల్లో,టీవీ ఛానల్ లో ముత్తుకున్న ఇప్పటివరకు పట్టించుకోకపోవడం శోచనీయం ఆరోగ్యాలని దెబ్బ తీసే ఇలాంటి చెట్లను నాటి ప్రజల ఆరోగ్యాలకు కారణం అవుతున్న వారిపై ఎలాంటి చర్యలకు అర్థం కావాలి.కనీసం చేసిన పొరపాటును సరిదిద్దుకొని ఆ చెట్లను తొలగించవలసిన అవసరం జిల్లాస్థాయి అధికారుల నుండి స్థానిక సంస్థలు కూడా యుద్ధ ప్రాతిపదికన ఈ మొక్కలను తొలగించుకుంటే మునుమందు ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతింటాయ ని పర్యావరణ అంటున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి అకారణమైన వృక్షాలను తొలగించాలని ప్రజలు పర్యావరణవేత్తలు తెలుపుతున్నారు.ఇలా కాకపోతే ఆరోగ్య పరిరక్షణపై ముందుకు వెళ్లడానికి పర్యావరణ వేత్తలు సిద్ధమవుతున్నారు.స్థానికంగా మున్సిపాలిటీ పరిధి నుండి గ్రామపంచాయతీ వరకు ఈ విషపూరిత చెట్లు నాటడానికి కారణం ఎవరైతే కారణమయ్యారు వారే వీటిని తొలగించవలసిన అవసరం ఉంది.ఏమి నిర్లక్ష్యం వహించిన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రజలు పర్యావరణ వేత్తలు అంటున్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్వో శ్రీరామ్..

**రామాయంపేట,ఆగస్టు02(సూర్య రేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రోగులకు వైద్యం ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నామని తెలిపారు.అలాగే ఆసుపత్రిలో ఫార్మసిస్టు ల్యాబ్ వార్డును పరిశీలించామని పేర్కొన్నారు.వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పలు చోట్ల వైద్య శిబిరాలు డాక్టర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆస్పత్రిలో రోగులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించామన్నారు.అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య సిబ్బంది 24 గంటలు పనిచేయాలని వైద్యులకు సూచించారు.ఆయన వెంట సిహెచ్ఓ కొండయ్య



హెచ్ఈఓ రామారావు,సూపర్వజర్ రాణి దీవెన,సిస్టర్లు కళ్యాణి,శిల్ప రాజమణి,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డైమండ్ హొటల్ ప్రారంభోత్సవానికి హాజరైన పెద్దలు,యువకులు,అభిమానులు



**అందోల్,ఆగష్టు02(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కుశ్నూర్ గ్రామంలో హాజీజు డైమండ్ హొటల్ ప్రారంభించారు.శు క్రవారం ప్రారంభ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నాగ్వర్ గ్రామానికి చెందిన దన్నెట్టి రామన్న హాజీజు పనిని గుర్తించి తన స్వంత ప్లాట్ లో ఆర్థిక సహాయం చేసి వాళ్ల కుటుంబానికి ఒక పెద్ద మనిషిలా ఆదుకున్నారు.ఈ మేరకు నిర్వాహకులు హజీజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## జలమండలిలో 11 మంది ఉద్యోగులు పదవీ విరమణ..



**రాజేంద్రనగర్,ఆగస్టు02(సూర్యరేఖ)** జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 11 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు.వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు,సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎం సురేష్,ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తిరుగులేని రాజకీయ శక్తి బీఆర్ఎస్ పార్టీ..

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి**



**మణికొండ,ఆగస్టు02(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న వారందరికీ భవిష్యత్‌లో తగిన గుర్తింపు లభిస్తుందని మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు.మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల,యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ నేతృత్వంలో శుక్రవారం పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సబితారెడ్డి నివాసంలో వారికి నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పి.సబితారెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరిస్తోందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందంటే అందుకు అప్పటి బీఆర్ఎస్ సర్కారు వెచ్చించిన నిధులేనని కార్తీక్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పలువురు యువనాయకులకు పార్టీ పదవులను కేటాయించారు.యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.శివకుమార్ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం సుమన్,ఉపాధ్యక్షులుగా కందాడ ప్రవీణ్ ఏ.తిరుపతి,కార్యదర్శిగా ఎం.శ్రావణ్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా కొలువురి జయరాం,ప్రధాన కార్యదర్శిగా బండి శ్యాంసుందర్ ఉపాధ్యక్షులుగా బెన్నీ,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రమోద్ కార్యదర్శిగా కృపాకర్,ఉప కార్యదర్శిగా రఘు వంశీ కోశాధికారిగా శేషనాగ్, షిండే పలువురిని పదాధికారులుగా నియమించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

**అంకితభావంతో పనిచేయాలి**

బీఆర్ఎస్ పటిష్టత కోసం అంకితభావంతో పని చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.చేవెళ్లకు చెందిన ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సబితా రెడ్డి,కార్తీక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# రామాలయాన్ని ఎండోమెంట్ కు అప్పగించడం దారుణం





**ఇది భక్తుల మనోభావాలు దెబ్బతీయటమే..**

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**

**రామయంపేట,ఆగస్టు 02(సూర్యరేఖ)** మెదక్ రామాలయాన్ని ఎండోమెంట్కు అప్పగించడం దారుణమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి అన్నారు.ఇందుకు నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఎన్నో ఏళ్లుగా లేనివిధంగా ఎండోమెంట్ కు అప్పగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది ముమ్మాటికి భక్తుల మనోభావాలు దెబ్బతీయటమే అన్నారు.ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా రామాలయాన్ని ఎందుకు ఎండోమెంట్ కు ఇచ్చారు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.తక్షణమే ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేయాలని అన్నారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ విషయంలో పోరాటం చేస్తామని అన్నారు. ఎండోమెంట్లో కలిపే పరిస్థితి వస్తే ముందస్తుగా ప్రకటన చేసి అభిప్రాయాలు తీసుకోవాల్సింది పోయి ఎవరికి తెలియకుండా ఎండోమెంట్లో కలపడం సమంజసం కాదన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు





**రూ.2కోట్ల 47లక్షలతో సీసీ రోడ్ల ,స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం..**

**కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు02(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీలోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని విజయపురి కాలనీ,సరస్వతి కాలనీ,సెవెన్ హిల్స్ కాలనీ,గణేష్ నగర్ శాంతినగర్ పద్మావతికాలనీ లలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.1కోటి 82లక్షలు స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ఉప్పల్ హిల్స్ కాలనీలో రూ 65 లక్షలు నిధులు మంజూరు చేయించి కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్,న్యూ విజయపురి కాలనీ అధ్యక్షులు లేళ్ల వెంకటేష్,నాగి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,నర్సింహ,ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు దుర్గం నవీన్ యాదవ్,గోవింద్ కుమార్ స్వామి,సల్లా ప్రభాకర్ రెడ్డి పి.రామ చందర్ అక్కు రవి,టి.శ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి, రాజు చారి మహేందర్ టి.విజయ్ సింగ్,ఎం. సత్యనారాయణచారి ఎం.సుధాకర్ రెడ్డి శ్రీనివాసు చందు విమల్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీ, ఎమ్మెల్యే,లకు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ విజ్ఞప్తి



**ఉప్పల్,ఆగస్టు 02(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,లకు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గోసుల విజయకుమార్,కిరణ్ కుమార్,లు ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు చిన్న చెరువు నందు ఆట స్థలం ఏర్పాటు చేయాలని,క్లాస్ రూమ్లు పెంచాలని. మండల ప్రాథమిక పాఠశాల ఇందిరానగర్ ప్రగతి నగర్ లో స్కూలు భవనానికి అదనపు రూములు నిర్మించి,ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని,రోడ్లపై మురుగు కొన్ని నెలలుగా ప్రవహిస్తున్న సమస్యను వెంటనే పరిష్కరించాలని,అలీ కేఫ్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వరకు గల సర్వీస్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని,అంతర్గత కాలనీలకు ఆర్టీసీ సౌకర్యం పునరుద్ధరించాలని,చిన్న చెరువు చుట్టూ పూర్తి స్థాయిలో కంచ నిర్మాణం ఏర్పాటు చేసి చెరువులోకి వర్షపు నీరు మాత్రమే వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.పెండింగ్ లో ఉన్న వాకింగ్ ట్రాక్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,అంతర్గత ప్రధాన రోడ్లపై అక్రమ వాహనాల పార్కింగ్ చేయడం వల్ల వచ్చిపోయే ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని,వర్షం పడినప్పుడు రోడ్డుపై ఒకే దగ్గరికి నీరు చేరుకోవడం వల్ల వచ్చి పోయే ప్రజలకి ఇబ్బందికరంగా ఉంటుందని వివరించారు. సమస్యలు కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని,ఇప్పటికైనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్వచ్ఛంద సంస్థ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్**



**కామారెడ్డి,ఆగస్టు 02(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీని శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాల గురించి షబ్బీర్ అలీకి విన్నపించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు కామారెడ్డి పర్యటన విజయవంతమైందని,వివిధ మండలాల మహిళా అధ్యక్షురాలు,బూత్ కమిటీ మహిళలందరూ ఉత్సాహంగా వచ్చి విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు మహిళా నాయకురాలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు ముమ్ముందు ఇదే ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## నార్ల పూర్ లో తల్లిపాల వారోత్సవాలు



**నిజాంపేట,ఆగస్టు02(సూర్యరేఖ)**మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శనివారం 3వ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి అరుణ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు గర్భిణీ స్త్రీలకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసమ్మ,స్వాతి,ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల..

**ఒకే రకం యూనిఫామ్ ధరించిన విద్యార్థులు..**



**నిజాంపేట,ఆగస్టు02(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ కు దీటుగా విద్యను అందించడం జరుగుతుందని పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఒకే రకం యూనిఫామ్ ధరించారు.ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రవేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు విద్యనందిస్తున్నామని తెలిపారు.రానున్న రోజుల్లో విద్యార్థులకు మంచి విద్యను అందించే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్,శ్రీలత,శ్రీకాంత్ గౌడ్,బాలమణి తదితరులు ఉన్నారు.

## నస్కల్ ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు..



**నిజాంపేట,ఆగస్టు02(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాల మరియు హరిజనవాడ స్కూల్ లో శనివారం బోనాల పండుగ సంబరాలను చేపట్టామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగరిక అన్నారు.విద్యార్థులు పోతరాజుల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆషాడ మాసం శ్రావణమాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ సంస్కృతికి ఆచార సాంప్రదాయాల ప్రతీక ఊరూరా వాడవాడలా సమర్పించే కానుక బోనమని బోనాల యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేస్తూ..గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో బోనాలను సమర్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఎల్లం సుమలత రాజశేఖర్ రాజయ్య జాకీ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం..



**నిజాంపేట,ఆగస్టు02(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం క్లస్టర్ లెవెల్ సాంఘిక శాస్త్ర కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి యాదగిరి హాజరయ్యారు.ఈ మీటింగ్ లో ఆర్ పిలు సబ్జెక్టులోని లెర్నింగ్ ఔట్కమ్స్ డిజిటల్ కంటెంట్ ని ఉపయోగించడం టీచింగ్ ప్లాన్స్ స్ట్రాటజీస్ ని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చారి,ఆర్ పిలు నరేష్,రమేష్,లు క్లస్టర్ లెవెల్ లోని నిజాంపేట, రామయంపేట,నార్సింగి,మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదు



**జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్ వాన్**

**కామారెడ్డి,ఆగస్టు 02(సూర్యరేఖ)** కామారెడ్డి మండలంలోని దేవన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని క్యాసంపల్లి ఆయుష్మంన్ ఆరోగ్య కేంద్రన్ని (ఉప ఆరోగ్యకేంద్రాన్ని) శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఆయుష్మంన్ ఆరోగ్య కేంద్రలో (ఉప ఆరోగ్య కేంద్రాన్ని) అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు.రక్త పరీక్షల గదిని పరిశీలించి అవసరమైన వారికి ప్రాథమికంగా వైద్య పరీక్షలు కచ్చితంగా చేయాలని అన్నారు. అదేవిధంగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి వర్షాకాలంలో అధికంగా ఉపయోగపడే జ్వరం విరేచనాలు దగ్గు,జలుబు తదితర వ్యాధుల మందులను ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, కాలం చెల్లిన మందులను ఉపయోగించారని ఆదేశించారు.వ్యాక్సినేషన్ గదిని పరిశీలించి గర్భిణీలకు,చిన్నారులకు నిర్ణీత సమయాలలో వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు.రోజు ఎంతమంది అవుట్ పేషంట్లు ఈ ఆస్పత్రికి వస్తున్నారని అడిగి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు,వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందడం జరిగింది..విధుల పట్ల అలసత్వం, అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన వాన నీటి ఇంకుడు గుంతను పరిశీలించారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఇంచార్జి పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభుకిరణ్,దేవన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జోహా ముజీబి,క్యాసంపల్లి ఉప ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మీనాక్షి దేవి ఉన్నారు.

# హబ్సిగూడ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,





**రూ.32 లక్షల రూపాయలు వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులు**

**ఉప్పల్,ఆగస్టు02(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లోని రామ్ రెడ్డినగర్ వీధి నెంబర్ -3,4,5లో సుమారు రూ.32లక్షలతో డ్రైనేజీ పైపులైను పనులకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,లతో కలిసి పనులు ప్రారంభించారు. అనంతరం డివిజన్లోని ఎస్ఎస్ నగర్ లో సుమారు రూ.5లక్షలతో మంచినీటి పైపులైను పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిండేరు హనుమంతరావు,చెల్లోజు ఎల్లాచారి చింతకింది ప్రవీణ్,న్యాలకొండ సుమన్ రావు,జిల్లెల రవీందర్ రెడ్డి,బండి పద్మ ,రంగారవి పుచ్చల అశోక్,రమేష్ నాయక్,సాదినేని గీత,మట్ట అరవింద్ జలమండలి అధికారులు జిఎం సంతోష్,ఎజిఎమ్ రజనీకాంత్, సూపర్వైజర్ రవీందర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే అభివృద్ధి





## రామంతపూర్ డివిజన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఆగస్టు02(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్లోని వెంకట్ సాయినగర్, సత్యానగర్ రామ్ శంకర్ నగర్లలో రూ.1కోటి వ్యయంతో నిర్మించే సివరేజ్ లైన్ పనులను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,లు స్థానిక కార్పొరేట ర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. కాలనీవాసులకు ఇచ్చిన మాట ప్రకారంగా సివరేజ్ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా చివరేజ్ లైన్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామంతపూర్ బాగాయత్ ప్రాంత ప్రజలు,అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కృషి ఎంతో ఉందని,స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ. ఎంపీ,ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ,ముత్తినేని జగదీష్,రేవు నరసింహ,సంతోష్ గుప్తా,కుమార్ స్వామి, నారాయణదాసు,వేముల తిరుపతయ్య పడిగం నాగేష్,అల్లాడి నిరంజన్,కల్మకల లింగం,బద్రీనాథ్, ఇలిటం నరసింహారెడ్డి,తమ్మలి రవి,పర్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతో ధర్నాలో పాల్గొన్న ప్రభు పూజారి



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు02(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కి బీసీపై చూపుతున్న కపటనాటకాన్ని వ్యతిరేకిస్తూ ఇందిర పార్క్ ధర్నా చోక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో కార్యకర్తలతో నాంపల్లి పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి పాల్గొని ధర్నా విజవంతానికి తనవన్తు కృషి చేసానని తెలిపారు.

## బ్యాండ్ మహేష్ కుటుంబానికి అండగా ఉంటా..

**మహేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు02(సూర్యరేఖ)** ఉప్పల్ లోని ఇందిరానగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బ్యాండ్ మహేష్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మహేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహేష్ కు కాంగ్రెస్ పార్టీతో ముఖ్యంగా పరమేశ్వర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గురించి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.తనకు అత్యంత సన్నిహితంగా ఉండే మహేష్ కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులను పరమేశ్వర్ రెడ్డి ఏబ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,లు ఓదార్చారు.తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో మహేష్ కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందిస్తానని పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం..

**పర్యావరణ పరిరక్షణకై వన మహోత్సవం..**

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మందమర్రి,ఆగస్టు 02(సూర్యరేఖ)** పచ్చదనాన్ని పెంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవానికి శ్రీకారం చుట్టిందని కార్మిక ఉపాధి గనులశాఖ మంత్రి చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.శనివారం మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంతంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ...ప్రకృతి పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేయాలని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉంది అని,ప్రస్తుత కాలంలో వాతావరణ కాలుష్యం పెరిగిన నేపథ్యంలో మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని చాలా వరకు వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు.యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన వన మహోత్సవం చాలా మంచి కార్యక్రమం అని నిర్వాహ కులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాయ లింగు,కార్యక్రమ నిర్వాహకులు పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్,నియోజకవర్గ జనరల్ సెక్రటరీ నేరటి వెంకటేష్ మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి,మండల జనరల్ సెక్రటరీ రవికిరణ్ శశిధర్,ఒజ్జ గణేష్ చోటు,రాజేష్, మహేష్ రహీం సతీష్ కిరణ్ జావిద్,అర్జున్, సురేందర్ చింటూ పార్థు రాజు లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్,మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్,పైడిమల్ల నర్సింగ్ పుల్లూరు లక్ష్మణ్, ఆకారం రమేష్,ఎర్ర రాజు సంగీ సంతోష్,ఇషాక్,ఎన్.ఎస్.యుఐ నాయకులు సట్ల సంతోష్,మహిళ అధ్యక్షులు గడ్డం రజిని బత్తుల సరిత,శ్రీలత, రాజేశ్వరి,లక్ష్మీ,సేవదళ్ జిల్లా అధ్యక్షుడు హాఫీజ్, ఉదయ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి కాలనీలోని సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్,ఆగస్టు 02(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...జిహెచ్ఎంసి అధికారులు సిసి రోడ్ల నిర్మాణ సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత సమయంలో సిసి రోడ్డుకు కావలసిన క్యూరింగ్ చేయాలని సూచించారు.అదే విధంగా సిసి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్,భాస్కర్ గుప్త, అనిల్ గోపాల్ రెడ్డి,దర్శన్ రెడ్డి,రుమీ సునీత భువన, మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## 10 చోట్ల ఉపఎన్నికలు ఖాయం:

**ఉప ఎన్నికలు జరిగితే 10 స్థానాలకు 10 బీఆర్ఎస్ కైవసం..**
**బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ జీవన్ సింగ్**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు02 (సూర్యరేఖ)** తెలంగాణాలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని ఉప ఎన్నికలు జరిగితే 10 స్థానాలకు 10 బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ...ఉప ఎన్నికలకు ఆయా నియోజకవర్గాలలో సన్నద్ధతను ఇప్పటినుంచే ప్రారంభిస్తామని,స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేలా నాయకులూ కార్యకర్తలతో గట్టిగా కృషి చేస్తామని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పార్టీ గ్రౌండ్ లెవల్ నిర్మాణంపై దృష్టి పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రానికి కాంగ్రెస్ పాలనలో అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటంతో ఒత్తిడి పెంచుతామని అన్నారు.

# నేటి నుండి 7వరకు హనుమాన్ బాలాజీ మందిరములో వార్షిక బ్రహ్మోత్సవాలు





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు02(సూర్యరేఖ)** నాంపల్లి నియోజకవర్గం అసిఫ్ నగర్ లోని దైభాగ్ ప్రాంతంలోగా శ్రీహనుమాన్ బాలాజీ మందిరంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సం.శ్రావణ మాస శుద్ధ నవమి ఆదివారం 3వ తేది నుండి శ్రావణ శుద్ధ త్రయోదశి గురువారం 7వ తేది వరకు 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటీ అధ్యక్షులు పి.సత్యం చారి వ్.కార్యదర్శి బి.రమేష్ కుమార్,లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గం వేడుకల కరదీపిక ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న రామానుజ జీయర్ స్వామిలు విచ్చేసి వారి చేతులమీదుగా దివ్య మంగళాశాసనములతో వేడుకలు ప్రారంభం అవుతాయని తెలిపారు. హిందూ బంధువులు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో వేడుకలను జయప్రదం చేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార్యదర్శిదాస శ్రీనివాస్ కోశాధికారి సామల శ్రీనివాస్ బ్రహ్మోత్సవ ఉత్సవ అధ్యక్షులు గౌరిగ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి గ్యాస్ సిలిండర్ స్టవ్ అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త



**శివంపేట:ఆగస్టు02(సూర్యరేఖ)**శివంపేట్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పెద్ద కోళ్ల మైసమ్మకి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి గ్యాస్ సిలిండర్ స్టవ్ ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య,తాజా మాజీ వార్డ్ సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్,కొవ్వూరి వెంకటేష్, వంజరి కొండల్,పంబాల సంతోష్,కుంట రాజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్,కమలయ్యగారి మల్లేష్,ముయ్యడి అంజయ్య, ఎర్రబోయిన బలరాం,దొడ్ల అశోక్,దర్జీ కొండల్ సాకలి మల్లయ్య,కొత్తపేట శ్రీనివాస్ గౌడ్,కమలయ్యగారి అర్జున్,బొడ్డు సురేష్,ముయ్యడి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాఘవేంద్రనగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్




**ఉప్పల్,ఆగస్టు02(సూర్యరేఖ)** నాచారం డివిజన్ లోని శ్రీరాఘవేంద్రనగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శనివారం జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.సుమారు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన చిన్న సైజు డ్రైనేజీ పైపులైన్లు ప్రస్తుత గృహ అవసరాలకు సరిపోకపోవడంతో నూతన ఒక అడుగు సైజు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు.డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాగానే సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, వర్క్ ఇన్స్పెక్టర్ శివ బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్,సంఘం యాదగిరి,మక్తాల శేఖర్ గౌడ్, కిట్టు,దేవేందర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,వెంకటరెడ్డి, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి సోదరుల ఆధ్వర్యంలో మహంకాళి మాత వార్షికోత్సవ పూజ..

**పూజ ఆపేందుకు యత్నించిన ఆలయ కమిటీ ప్రతినిధులు..**
**కోర్టు ఆదేశాల మేరకే పూజలు నిర్వహించాం..**




**ఉప్పల్,ఆగస్టు02(సూర్యరేఖ)**ఉప్పల్ లోని మహంకాళి ఆలయంలో గత 26 సంవత్సరాలుగా మహంకాళి సోదరులు మహంకాళి లక్ష్మణ్ మహంకాళి నర్సింహ,మహంకాళి రాజు ఆలయంలో మహంకాళి మాత వార్షికోత్సవ పూజను నిర్వహిస్తున్నారు.శనివారం ఉదయం ఆలయ చైర్మన్ తెలుకల మోహన్ రెడ్డి,సభ్యులు 15 మంది,ఉప్పల్ పోలీసులతో కలిసి వచ్చి కోర్టు ఆదేశాన్ని చూపిస్తూ పూజను ఆపడానికి ప్రయత్నించారు.వారు కోర్టు ఆదేశాన్ని గౌరవించలేదని పూజలను ఆపమని మహంకాళి నరసింహ వాదించి పూజలు కొనసాగించారు.తాము కోర్టు ఆదేశాల మేరకు పూజ నిర్వహిస్తున్నట్లు మహంకాళి సోదరులు తెలిపారు

# సాయిదుర్గానగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పోరేటర్ బోహిని దర్శన్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు02(సూర్యరేఖ)** అభివృద్ధి కార్యక్రమాలే ప్రధమ కర్తవ్యంగా భవిస్తూ భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ కార్పోరేటర్ బోహిని దర్శన్,జియాగూడ డివిజన్ లోని సాయిదుర్గానగర్ లో 30 లక్షల విలువ గల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.సాయిదుర్గానగర్ వాసులు భారీసంఖ్యలో పాల్గొని కృతజ్ఞత పూర్వకంగా కార్పోరేటర్ బోహిని దర్శన్ ను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ...డివిజన్ లో ప్రజలకు అందుబా టులో ఉంటూ,వారిలో ఒకరిగా మెలుగుతూ వారితో మమేకమై వారి సమస్యలు ఎప్పటికి అప్పుడు పరిష్కరించడం జరుగుతుందని అన్నా రు.డివిజన్ పరిధిలో చాలా ప్రాంతాలల్లో మురుగు నీరు పారుదల పైప్ లైన్ పనులు,తగు నీటి సరఫరా పైప్ లైన్ పనులు పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మురళి జగదీష్ రాకేష్ జైన్ టిల్లు బన్సీలాల్,సతీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇంటి నెంబర్,పట్టా పొంది మోసానికి పాల్పడిన వైనం



ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు పోచయ్య





**బెల్లంపల్లి,ఆగస్టు02(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తీ తిలక్ స్టేడియం ఎదురుగా గల తోట పోచన్న అనే వృద్ధుని ఆధీనంలోని ఇంటి స్థలాన్ని స్థానికంగా ఉండే వంగల చక్రపాణి అనే వ్యక్తి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని బాధితుడు ఆరోపించాడు. బాధితుడి వివరాల ప్రకారం గత 60 సంవత్సరాలుగా తాను సి21క్వార్టర్ లో నివసిస్తున్నానని,ఉద్యోగరీత్యా సింగరేణి ఉద్యోగం పదవి విరమణ పొందిన అనంతరం పక్కన ఉన్న కొద్ది స్థలంలో ఫెన్సింగ్ వేసుకొని చెట్లు పెంచుకుంటు జీవిస్తున్నామని తెలిపారు.అయితే తన క్వార్టర్ వెనకాల డోర్ వద్ద నిలబడి చక్రపాణి మున్సిపాలిటీ నుండి అక్రమంగా ఇంటి నెబరు పొందాడు.ఆ తర్వాత 76 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్నాడని తెలియడంతో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా వెంటనే విచారణ జరిపిన అధికారులు ఆ ఇంటి నెంబర్ ను తొలగించారు.అదేవిధంగా 76 జీవో ప్రకారం పొందిన అక్రమ పట్టా విషయమై జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వ అధికారులకు తెలియజేయగా ఆ సమయంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ ఉండగా అధికారులు వారి పనుల్లో వారు నిమగ్నమైపోయారని తెలిపారు.అయితే అక్రమంగా తన ఇంటి వెనుక నిలబడి తప్పుడు ఇంటి నెంబర్ పొంది పట్టా తీసుకొని మోసానికి పాల్పడ్డాడని అన్నారు.ఈ విషయమై సంబంధిత పోలీస్,రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి వృద్ధులమైన మాకు న్యాయం చేయాలని కోరారు.తన ఆధీనంలో ఉన్న భూమికి పట్టా పొందెందుకై ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి రుసుము కూడా చెల్లించినట్లు తెలిపారు.ప్రభుత్వం మారడంతో తనకు వచ్చే పట్టా ఆగిపోవడంతో తనకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# నిజాంపేటలో స్పీడ్ బ్రేకర్లు వేయండి



ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు అవసరం..
గ్రామాలలో రోడ్డు వెంబడి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వేడుకోలు..



**నిజాంపేట,ఆగస్టు02(సూర్యరేఖ)** మండల కేంద్రంలో 765 డీజి రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.గతంలో చిన్నగా ఉన్న రోడ్డును పెద్దగా చేసి డివైడర్లు ఏర్పాటు చేసి మధ్యలో ఐమాక్స్ లైట్లు పెట్టడంతో ఊరుకు కొత్త శోభ సంతరించుకుంది.అలాగే ఈ రోడ్డు బాగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆర్ అండ్ బి అధికారులను కోరారు. కొత్తగా రోడ్డు కావడంతో గ్రామాలలో వాహనదారులు స్పీడుగా వెళ్లడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా కనిపిస్తుందని,తప్పకుండా గ్రామంలోని ప్రధాన కూడలిన వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చున్నారు.

**-గ్రామాలలో రోడ్డు వెంబడి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయండి..**
**-మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్**

రామాయంపేట నుండి సిద్దిపేట వరకు నూతనంగా ప్రారంభించినటువంటి 765 డీజి రోడ్డు పనులు శరవేరంగా పూర్తయ్యాయి.ఈ రోడ్డు పనులు పూర్తి అవ్వడంతో రోజురోజుకు వాహనాల రద్దీ పెరిగిపోయిందని,గ్రామాలలో ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు.ఇటీవల అతివేగంతో ఎన్నో ప్రమాదాలు జరిగాయని,అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లకు మొగ్గు చూపి ప్రమాదాలను నివారించాలన్నారు.

# బీసీ రిజర్వేషన్లో పూర్తి 42 శాతం బీసీలకే చెందాలి

**జాబితా నుండి 10 శాతం ముస్లిం రిజర్వేషన్ బేషరతుగా తొలగించాలి..**
**దొర్తుల శ్రీనివాస్ డిమాండ్..**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు2 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లో పూర్తి 42 శాతం బీసీలకే చెందాలని,బీసీ జాబితాలో ఉన్న10 శాతం ముస్లిం రిజర్వేషన్ బేషరతుగా తొలగించాలని సబ్జిమండి గంగపుత్ర (బెస్త) సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గం సబ్జిమండిలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ. కాగితాలకే పరిమితమైన మోసపూరిత వాగ్దానాలతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రతి బీసీ ఒక సైనికుడి వలె యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీసీలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి ఏడాది 20 వేల కోట్లు కేటాయిస్తామని,ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క హామీని బీసీలకు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులవృత్తులను ప్రోత్సహించే పథకాలకు సబ్సిడీ కింద రుణాలను ఇచ్చే పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గండి కొట్టిందని అన్నారు.56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42లో శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతామని అన్నారు.ముస్లింలను 10 శాతం జనాభాగా చూపించి 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇచ్చే కుట్ర జరుగుతుందని,దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని దొర్తుల శ్రీనివాస్ అన్నారు. బీసీలకు విద్యా,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ ఆర్థిక రంగాలలో సమానమైన వాటా దక్కేవరకు గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సాధించేవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు.

## కొల్చారం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ మొయినోద్దీన్..




**కొల్చారం,ఆగస్టు02,(సూర్యరేఖ)** కొల్చారం మండల నూతన ఎస్సైగా మొహమ్మద్ మోయి నోద్దిన్ బాధ్యతలు స్వీకరించారు.శనివారం కొల్చారం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ...అసాంఘిక కార్యక్రమాలు,చట్ట విరుద్ధమైన పనులు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొల్చారం ఎస్సై మొయినుద్దీన్ తెలిపారు.ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని మీకు ఏదైనా సమస్యలోస్తే నేరుగా, ఫోన్ ద్వారా తెలుపాలని అన్నారు. ప్రజల సహకారం ఉండాలని ఎస్సై మొయినొ ద్దీన్ తెలిపారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా..



**శివంపేట:ఆగస్టు02(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని చండి గ్రామానికి చెందిన మియ్యాడి నర్సిములు కూతురు మానస వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,చండి గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి రామస్వామిగౌడ్ సురేష్ శివంపేట వార్డ్ సభ్యులు కొవ్వూరి వెంకటేష్,వంజరి కొండల్,బసంపల్లి పోచగౌడ్,పంబల సంతోష్, బీఆర్ఎస్ నాయకులు బసంపల్లి రామాగౌడ్, కమలయగారి మల్లేష్,ముయ్యడి అంజయ్య, ఉదండాపురం యాదయ్యాగౌడ్ పంబాల భూమేష్, బసంపల్లి సుదర్శన్ గౌడ్,కొత్తపేట శ్రీనివాస్ గౌడ్, బొడ్డు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కులను పూర్తిగా కాలరాశారు..

బిసి ధర్నాకు తరలిన రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ నాయకులు..
బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్





**రాజేంద్రనగర్,ఆగస్టు02(సూర్యరేఖ)** రాష్ట్రంలో బీసీల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాసిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ఆరోపించారు.హైదరాబాద్ నగరంలోని ఇందిర పార్క్ వద్ద అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పూర్తిగా వారికే ఇవ్వాలనే డిమాండ్ చూస్తూ బీజేపీ మహాధర్నా చేపట్టారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...బీసీ సామాజికవర్గాన్ని కాంగ్రెస్ పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42శాతం కేటాయిస్తూ చట్టం తీసుకువచ్చారు.కానీ 42శాతం బీసీలకు కేటాయించిన దానిలో 10శాతం ముస్లింలకు కేటాయించడం జరిగిందిన్నారు.దీనిని పూర్తిగా ఖండిస్తూ పూర్తిగా ఏదైతే కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ చెప్పినట్టు ప్రకారం 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు తమ ఉద్యమం ఆగదని వివరించారు.బీసీలకు కాంగ్రెస్ నిలువునా మోసం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.బీసీ రిజర్వేషన్లపై బీజేపీని ప్రశ్నించే హక్కు హస్తం పార్టీకి లేదన్నారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ జి,బాబురావు సోల్జర్ రెడ్డి,వనితరెడ్డి,బండారి బాలకృష్ణ,జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి తిరుమలేష్,మల్లేష్ చారి,సురేందర్,శ్రీనివాస్ రెడ్డి,శివమాగాణి రాజకుమార్యాదవ్ పద్మావతి,సరిత రెడ్డి,అంబిక,పర్వతాలు యాదవ్,విజయ్ యాదవ్,శివ,గోపాల్ ముదిరాజ్,గణేష్,నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదవాడికి ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపేరుతో ఘరానా దోపిడి

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేకతార్**
**ప్రైవేట్ ఇంజనీర్ లబ్ధిదారుల నుండి ఘరానా దోపిడీ..**
**ఏఈ మాటను పక్కనపెట్టిన పంచాయతీ సెక్రటరీ..**
**గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకుంటాం..**
**ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యం చౌహాన్**





**కొల్చారం,ఆగస్టు 02(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నిరుపేదకు నివాసం ఉండాలని,ప్రణాళికతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని ఉద్దేశంతో అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంజనీరింగ్ పేరుతో లబ్ధిదారుల వద్ద ఘరానా దోపిడీ చేయుచున్నట్లుగా సమాచారం. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో అర్హులైన పేద ప్రజలకు 25 మందికి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేశారు. వ్యవసాయం చేసుకునే పేద ప్రజలైన లబ్ధిదారుల నుండి ఇందిరమ్మండ్లను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఇంజనీర్ రూ.7వేలు లబ్ధిదారుల వద్ద దండుకుంటున్నారు.ఇందులో విడతల వారీగా చేసుకొని ముగ్గు పోసినప్పుడు రూ.2వేలు,పిల్లర్స్ నిలబెట్టినప్పుడు రూ.2వేలు,మళ్లీ ఆ ఇంజనీరింగ్ చూడడానికి వచ్చినప్పుడు రూ.2వేలు,ఇంకోసారి వచ్చినప్పుడు రూ.1000 వేలు తీసుకుంటున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు.ఈ విషయమై ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్ గ్రామ సెక్రెటరీని ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రైవేటు ఇంజనీరు లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకోవడం ఏమిటని గ్రామ సెక్రెటరీని ప్రశ్నించారు.ప్రభుత్వం అర్హులైన పేదలకు ఐదు లక్షలు వస్తున్నామని ప్రభుత్వం చెపుతుంటే ప్రైవేట్ ఇంజనీర్ లబ్ధిదారుల వద్ద దోపిడీ చేస్తున్నారు

**-కలెక్టర్ ఆశయం,నిరంతర ప్రక్రియ..**

మెదక్ జిల్లాలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో ప్రతిరోజు అనేక గ్రామాలలో పర్యటిస్తూ ఇందిరమ్మ నిర్మాణ పనులను పరీక్షిస్తూ సూచనలు ఇస్తూ ఈ పటిష్టమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు తెలియజేస్తూ దీనిని ఒక నిరంతర ప్రక్రియగా కలెక్టర్ చేసుకున్నారు.కానీ ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రైవేటు ఇంజనీర్ ఆసరాగా చేసుకుని లబ్ధిదారుల నుండి డబ్బులు దండుకోవడం ఎంతవరకు సమంజసం గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.

**- ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యం చౌహాన్ వివరణ..**

అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ నిర్మాణం చేయుటకు మండల ఏఈ మరియు పంచాయితీ సెక్రెటరీ ముగ్గు పోస్తున్న సమయంలో దగ్గరుండి మార్కింగ్ చేయవలసి ఉంటుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యం చౌహన్ వివరణ ఇచ్చారు.మార్కింగ్ చేసిన తర్వాత లబ్ధిదారులు మేస్త్రీలతో నిర్మాణ పనులు చేయించుకోవలసి ఉంటుందన్నారు.ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ నిర్మాణాల పన్నులను పరిశీలించడానికి మంగళవారం కొల్చారం మండలంలోని వరిగంతం గ్రామమునకు వస్తున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యంచౌహాన్ తెలిపారు.

# విద్య,వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు





**రాష్ట్ర కార్మిక,ఉపాధి,గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి**

**మంచిర్యాల,ఆగస్టు 02(సూర్యరేఖ)** రాష్ట్రంలో విద్య,వైద్య రంగాలను బలోపేతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి,గనులశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.శనివారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని కాకతీయ కాలనీలో ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.పి.ఎ. భాస్కర్,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య,లతో కలిసి ప్రారంభించి విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందించిన అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తహశిల్దార్ పి.సతీష్ కుమార్ శర్మ క్యాతన్ పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు,లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ...మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు విద్యుత్ మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కొక్క నియోజకవర్గంలో రూ 200 కోట్లలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,చెన్నూర్ నియోజక వర్గ పరిధిలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయం జరిగిందని తెలిపారు.అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని,సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం లోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని,ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితం గా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో రూ.5 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే రాయితీ గ్యాస్ సిలిండర్,ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి గృహం పలు పాఠశాలలలో భోజనశాల వంటశాల ఏర్పాటు కొరకు అందిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య,వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా,ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు,సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రులలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు అందిన 3 వేల 967 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన 3 వేల 220 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని తెలిపారు.అనంతరం అర్హత గల లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**మందమర్రి,ఆగస్టు02(సూర్యరేఖ)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈద లింగయ్య జన్మదిన వేడుకలను స్నేహితులు ఈజీఎస్ సహోద్యోగుల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈజీఎస్ సిబ్బంది సమక్షంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్ మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్ర స్థాయిలో కీలక పాత్ర వహిస్తుంటారని,అలాంటి వారి పనికి గుర్తింపుగా వారిని అభినందించడానికి ఇలాంటి కార్యక్రమాన్ని సహకార సిబ్బంది ఐక్యంగా తమ తోటి ఉద్యోగికి జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం లలిత కుమారి,ఈసీ మధు టిఏలు రాజమల్లు,కుమార్,సిఓ సాగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్,మాజీ సర్పంచ్ కొమురయ్య కాంగ్రెస్ నాయకులు గోదారి రాజేష్, నీలం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు..



**శివంపేట:ఆగస్టు02(సూర్యరేఖ)**జనహిత పాదయాత్రలో భాగంగా టిపిసిసి తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో శివంపేట మండలానికి చెందిన పిల్లుట్ల గ్రామ వాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ మెదక్ జిల్లా ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ , నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,శివంపేట్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర..

**జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు**



**రాజేంద్రనగర్,ఆగస్టు02(సూర్యరేఖ)** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల దే కీలక పాత్ర అని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు అన్నారు. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రమేష్ నాయక్ పదవి విరమణ వీడ్కోలు సమావేశంను శనివారం పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సుశీంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై పదవీ విరమణ పొందుతున్న కిషన్ నాయక్ దంపతులను పూలమాలు,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుశీంద్ర రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా గుర్తు ఉంటాయని అన్నారు. ఆయన నాయకత్వంలో,పాఠశాల అనేక మైలురాళ్లను సాధించింది,వాటిలో నూతన భావనలు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఎన్నో రావడం జరిగిందన్నారు.వృత్తి పట్ల అంకితభావంతో పనిచేశారని ఉద్యోగం జీవితంలో వారు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారన్నారు.పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆనందంగా, సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహచర ఉపాధ్యాయులు కిషన్ నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, మాజీ విద్యాధికారి రాంరెడ్డి,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత ఉపాధ్యాయ సంఘాల నాయకులు మహేందర్ రెడ్డి,కృష్ణారెడ్డి,రాఘవేందర్, ప్రవీణ్,జనార్దన్ చారి,గోపాల్, గోపాల్ నాయక్,సుదర్శన్, నరసింహాచారి శ్రీనివాస్ సాగర్, వెంకటయ్య,సరళమ్మ, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# "ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం"








**రాజేంద్రనగర్,ఆగస్టు02(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం శనివారం రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా జరిగింది.2021-2022 మధ్య ఉత్తీర్ణులైన 844 మంది యూజీ పీజీ,పిహెచ్.డి విద్యార్థులకి విశ్వవిద్యాలయ కులపతి,రాష్ట్ర గవర్నర్ శ్రీజిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ స్నాతకోత్సవంలో పట్టాలు ప్రధానం చేశారు. తొలుత వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వార్షిక నివేదికను సమర్పించారు. విశ్వవిద్యాలయం వివిధ పంటల్లో విడుదల చేసిన వంగడాలు జాతీయస్థాయిలో ఆదరణ పొందుతున్నాయని అల్దాస్ జానయ్య తెలిపారు. బోధన,పరిశోధన,విస్తరణల్లో విశ్వవిద్యాలయం బహుముఖ ప్రతిభ కనబరుస్తుందన్నారు. దేశ, విదేశాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థల తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని జానయ్య తెలిపారు.అగ్రి హబ్,ఇతర ల్యాబ్‌ల్ని విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఐసిఏఆర్ విశ్వవిద్యాలయ కులపతి శ్రీజిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ల తోడ్పాటు తో విశ్వవిద్యాలయాన్ని అత్యున్నత స్థాయికి తీసు కెళ్లడానికి కృషి చేస్తున్నామని జానయ్య వివరించారు.ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఏఆర్)డైరెక్టర్ జనరల్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డిఎఆర్ ఇ)కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ స్నాతకోత్సవ ప్రసంగం చేశారు.ఈ విశ్వవిద్యాలయంలో చదివిన ఎందరో వ్యక్తులు నేడు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్థానాల్లో ఉండి దేశానికి,రైతాంగానికి సేవలు అందిస్తున్నారన్నారు. ఒకనాడు ఆహార కొరత ఎదుర్కొన్న దేశం నేడు ఆహార ధాన్యాల మిగులు స్థాయికి చేరుకుందని జాట్ అన్నారు.దీనికి శాస్త్ర విజ్ఞానం,ప్రభుత్వాల విధానాలు,రైతుల నిరంతర శ్రమలే దోహదం చేశాయన్నారు.నేడు తెలంగాణ, ఇతర రాష్ట్రాల కారణంగా దేశం వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో నిల్చిందన్నారు.భూగర్భజలాల క్షీణత,భూసార క్షీణత పర్యావరణ విధ్వంసం, పర్యావరణ మార్పులు వంటి సవాళ్లను నేడు మనం ఎదుర్కొంటున్నామని జాట్ అన్నారు.ఈ సవాళ్లను సమర్ధంగా ఎదుర్కొని 2047 నాటికి "వికసిత్ భారత్" గా రూపాంతరం చెందటానికి అందరూ కృషి చేయాలన్నారు.స్థానిక పంటలను తృణధాన్యాల పంటలను విరివిగా ప్రోత్సహించాలన్నారు. కొత్త కొత్త అంశాల్లో పరిశోధనలు చేపట్టాలని వ్యవసాయ రంగంలో డేటాని సమర్థంగా వినియోగించుకోవాలని, సహజ సేంద్రియ వ్యవసాయ అంతర పంటల సాగులపై దృష్టి పెట్టాలని జాట్ సూచించారు. నూతన నైపుణ్యాల్ని ఉపయోగించుకోవాలని పరిశోధనల్ని రైతుల ముంగిటకు సాధ్యమైనంత త్వరగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో అధునాతన నైపుణ్యాలు, బోధనలకి పెద్దపీట వేయాలని మానవ వనరుల యాజమాన్యాన్ని సమర్థవంతంగా చేపట్టాలని జాట్ అభిప్రాయపడ్డారు. అదేవిధంగా సంస్థల్లో అవసరమైన సంస్కరణలు చేపట్టి సంస్థలన్ని పూర్తి సమన్వయంతో పనిచేయాలన్నారు.వ్యవసాయ పరిశోధనల్లో పెట్టుబడులు మరింత పెరగాల్సిన అవసరం ఉందని జాట్ అభిప్రాయపడ్డారు. 1965లో నాటి ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జాతికి అంకితం చేసిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం బహుముఖాలుగా విస్తరించడం చాలా గర్వకారణమని రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి శ్రీజిష్ణుదేవ్ వర్మ అభినందించారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లకు దీటుగా పనిచేస్తూ వ్యవసాయ విశ్వవిద్యాలయం తన ప్రయాణాన్ని సాగిస్తుందన్నారు.దేశంలోనే తొలిసారిగా ఈ మధ్యనే వ్యవసాయ విశ్వవిద్యాలయం,సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా స్మార్ట్ డిజిటల్ వ్యవసాయాల పరిశోధనలకు పెద్దపీట వేస్తూ ఎస్ బిఐ ఫౌండేషన్ సహకారంతో అరిసా ల్యాబ్‌ని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తుందన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం దేశంలో తొలి పది స్థానాల్లో నిలవనుందని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మధ్య నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం,'ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు' కార్యక్రమాల వల్ల రైతాంగానికి చాలా మేలు జరిగిందని వివరించారు. వాతావరణ మార్పులు, మార్కెటింగ్ తదితర సవాళ్లకు అనుగుణంగా శాస్త్రవేత్తలు కొత్త పరిష్కారాలు చూపించాలన్నారు. యువతకి మహిళలకి ఉపాధి కల్పించడంతోపాటు పేదరికం రూపుమాపి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో వ్యవసాయానిది ప్రధాన పాత్ర అని..యువ పట్టభద్రులు రైతులకు నిరంతర సేవలందిస్తూ వారి సాగుని లాభసాటిగా చేసేందుకు కృషి చేయాలని గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి శ్రీజిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పీజీ,పిహెచ్.డి విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభగల కనపరిచిన 20 మంది విద్యార్థులకు 30 బంగారు పతకాలు అందజేశారు.కంది అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన జి.భార్గవి బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్)లో అత్యధిక ఓజీపీఏ సాధించినందుకు 6 బంగారు పతకాలు,వరంగల్ వ్యవసాయ కళాశాలకు చెందిన అర్షియా తబస్సుమ్ బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్‌లో అత్యధిక ఓజీపీఏ సాధించినందుకు నాలుగు బంగారు పతకాలు పొందింది.ఈ స్నాతకోత్సవంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు విశ్వవిద్యాలయ అధి కారులు పూర్వ ఉపకులపతు లు,రిజిస్ట్రార్‌లు ఐసిఏఆర్ సంస్థల ప్రతినిధులు అధికారులు వివిధ బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజంలో సుఖ సంతోషాలు

**జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. బ్రహ్మారెడ్డి**
**జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నూతన కార్యవర్గం ఎన్నిక**



**హైదరాబాద్,ఆగస్టు 02(సూర్యరేఖ)** శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని,జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదులోని కొత్తపేట జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్య లక్ష్మి జాతీయ జనరల్ సెక్రటరీ కృష్ణాజి ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ...భారత రాజ్యాంగంలో 51ఏహెచ్ ప్రకారం ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని,శాస్త్రీయ దృక్పథం మాత్రమే సమాజ పురోగతిని మార్చగలదని అందుకోసమే జన విజ్ఞాన వేదిక ఉత్తమ పౌర సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తూ ఉందని అన్నారు.జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ. విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ని డెవలప్ చేసినట్లయితే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందని ఆ విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. జాతీయ జనరల్ సెక్రటరీ కృష్ణాజి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్య ఆరోగ్యం పర్యావరణ రంగాల్లో పనిచేస్తుందని విద్యార్థులకు జీవన నైపుణ్యాలను నేర్పించినట్లయితే భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు.జెవివి పర్యావరణ కన్వీనర్ డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ... నిత్యజీవితంలో జరిగే సైన్స్ కు పాఠ్యాంశాలలో ఉన్న సైన్స్ కు మధ్య తేడాలు ఉన్నాయని,మనం చదువుకునే సైన్స్ ని నిత్యజీవితంలోకి అనువదించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సిటీ కమిటీని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా జి.కొండలరావు నగర ప్రధాన కార్యదర్శిగా విజయ కందుకూరి కోశాధికారిగా విజయలక్ష్మిని నియమించారు. సలహాదారులుగా హైకోర్టు న్యాయవాది కడారి ప్రభాకర్ రావు,సలహా సంఘం సభ్యులుగా మాదివాడ రామబ్రహ్మం తులసీరామ్,గంజి ఈశ్వర లింగం,ఆర్కే పద్మ,సురేష్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జేవివి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్,వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృత సమానం..

**తల్లిపాల వారోత్సవాల్లో ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం..**
**ప్రజా ఆరోగ్య మేనేజర్ కె.గౌరీ**



**రాజేంద్రనగర్,ఆగస్టు02(సూర్యరేఖ)** ప్రతి తల్లి పుట్టిన తన శిశువుకు ఇచ్చే తల్లిపాలు ఆ బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు పునాదులని శివరాంపల్లి లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా ఆరోగ్య విభాగం మేనేజర్ కె.గౌరీ తెలిపారు.బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలు ఆ పై తల్లి పాలు పట్టడం శ్రేయస్కరమని ఆమె చెప్పారు. శనివారం మార్కండేయనగర్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బస్తీ దావఖానలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భగా తల్లులు,మహిళలను ఉద్దేశించి పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ మాట్లాడుతూ... నవజాత శిశువుకు తల్లి పాలు ఒక దివ్య ఔషధంగా పని చేస్తాయని,ముర్రుపాలు శిశువులో రోగ నిరోధక శక్తిని ఉత్పత్తి చేస్తాయన్నారు.కొందరు తల్లులు బిడ్డకు పాలు ఇవ్వడానికి ఇష్టపడరని,వారి అందానికి ప్రాధాన్యత ఇస్తుంటారని,అలాంటి వారికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని సూచించారు.అమృతం లాంటి పాలను బిడ్డకు ఇవ్వకపోతే తల్లి అనారోగ్య సమస్యలు ఎదుర్కొక తప్పదని ఆమె చెప్పారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్ చెల్లా రత్నం ఆకు కూరలు, కూరగాలయు పప్పు దినుసులు,చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఆకు కూరలు కూరగాయాలు చిరుధాన్యాలు,పప్పు దినుసులతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎ.ఎన్.ఎం. ప్రేమాదేవి ఆశావర్కర్లు మంగ మణెమ్మ లక్ష్మీ రేణుక తదితులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ 16వ వార్డు ఇంచార్జ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి,ఆగస్టు02(సూర్యరేఖ)** బెల్లంపల్లి బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గోడిసేల మనోహర్ మణి పుట్టినరోజు సందర్భంగా వారికీ బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కష్ట కాలంలో పార్టీకి ఎంతో వెన్నుముకగా ఉంటూ..పార్టీ కష్ట కాలంలో పార్టీతో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అధికారంలో రాగానే యువ నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందరూ సిద్ధంగా ఉండాలని అందరూ కలిసికట్టుగా పోరాడితే విజయం మనదే అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్,టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ అలీ భాయ్,టౌన్ జనరల్ సెక్రటరీ ఆకుల సాయి లడ్డు, యువనాయకులు రవితేజ,తదితరులు పాల్గొన్నారు

## నేడు శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో సమావేశం..

**తరలిరావాలని కోరిన భాగ్యనగర్ గణేశ సమితి**
**రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,ఆగస్టు01 (సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ ఆధ్వర్యంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని బండ్లగూడ శారదాధామం శ్రీసరస్వతీ శిశుమందిర్ లో సమావేశాన్ని ఆదివారం నిర్వహించడం జరుగుతుందని భాగ్యనగర్ గణేశ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్ తెలిపారు.ఈ సమావేశానికి ప్రతి డివిజన్ ప్రతి మండలం నుండి ఒక కన్వీనర్ నలుగురు జాయింట్ కన్వీనర్లను తీసుకొని రావాలని కోరారు.ఈ సమావేశానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు వైకుంఠం,భాగ్యనగర్ గణేశ సమితి కార్యవర్గ సభ్యులు రూపు రాజులు విచ్చేసి మార్గదర్శనం చేయనున్నట్లు వివరించారు.కావున రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ సభ్యులు అందరు కూడా సమయానికి వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# హలో దివ్యాంగు ఛలో గజ్వేల్ సన్నాహక సభను విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిషన్ మాదిగ**



**కుకునూరుపల్లి,ఆగస్టు02(సూర్య రేఖ)** సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిన్న రాజు గారి కిషన్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన హలో దివ్యాంగు ఛలో హైదరాబాద్ ఆగస్టు 13వ తేదీన జరగబోయే మహా సింహగర్జనను ఉద్దేశించి,ప్రతి నియోజవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలో ఆగస్టు 3వ తేదీన శోభ గార్డెన్ గజ్వేల్ లో నిర్వహించనున్నారు.మండల అధ్యక్షులు చిన్న రాజుగారి కిషన్ మాట్లాడుతూ. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ ఉద్యమంతో పాటు వివిధ రకాల కుల మతాలకతీతంగా పేద వర్గాల కోసం సామాజిక న్యాయం కోసం పోరాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎలక్షన్ ముందు పెన్షన్ పెంచుతామని చెప్పి ప్రభుత్వంలోకి రాగానే మర్చిపోయారు.ఇప్పటికి 19 నెలలు గడిచిన ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని గుర్తు చేశారు.కుకునూరు పల్లి మండల ఇన్చార్జ్ గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ. వృద్ధులకు వికలాంగులకు రూ.2016 ఉన్నటువంటి పింఛన్ రూ.4016 చేస్తామని వికలాంగుల పింఛన్ రూ.4016 ఉన్న పింఛన్ రూ.6016 చేస్తానని ఇప్పటివరకు చేయకపోవడం బాధాకరమని తెలియజేశారు. పెన్షన్ తీసుకుని వారు ఖచ్చితంగా సన్నాక సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి మండల ఉపాధ్యక్షులు బండారి మల్లేశం బూరుగు రాజు వీహెచ్‌పీఎస్ అధ్యక్షులు తన్నీరు సాయిల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న రాజు గారి నరేశ్,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి,ఆగస్టు02(సూర్య రేఖ)** నిజామాబాద్ ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు నుండి ఆర్మూర్ పట్టణం వరకు జరిగిన పాదయాత్రలో మీనాక్షి నటరాజన్,బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి సీతక్క,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ..వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడంలో తెలంగాణ దేశంలోనే ఒక నమూన అన్నారు.4 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకున్న రాహుల్ గాంధీని అనుసరించడం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని అన్నారు.పాదయాత్ర ద్వారా ప్రజల సామాజిక ఆర్థిక స్థితి గతులను అర్థం చేసుకోవాలని రాహుల్ గాంధీ పిలుపు మేరకు మీనాక్షి నటరాజన్,మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను ప్రారంభించారన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు తెలుపుతూ ప్రజాపాలన అందివ్వడానికే ఈ పాదయాత్ర ఉద్దేశ్యమని తెలిపారు.

## శివంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సిసి రోడ్డు నిర్మాణం



**శివంపేట,ఆగస్టు02(సూర్య రేఖ)** శివంపేట్ మండల కేంద్రంలో పోలీసుస్టేషన్ లో గల రోడ్డు మరమత్తు పనులను ఫ్లెమింగ్ ఫార్మా కంపెనీ చొరవతో స్థానిక ఎస్సై చల్లా మధుకర్ రెడ్డి సీసీ రోడ్డు పనులు చేయించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..స్థానిక పోలీస్ స్టేషన్లోకి వాహన రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉండటం వలన సిసి రోడ్డు పనులు నిర్మాణం చేపట్టామని సందర్భంగా ఆయన తెలియజేశారు.

## శ్రావణమాసం పురస్కరించుకొని చాకరిమెట్ల దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొడకంచి బ్రదర్స్...



**శివంపేట,ఆగస్టు02(సూర్యరేఖ)**శివంపేట మండలంలోని చిన్నగొట్టి ముక్కల గ్రామ సమీపంలో గల చాకరిమెట్ల దేవస్థానంలో శ్రావణమాసం పురస్కరించుకొని గత సంవత్సరం మాదిరిగానే కొడకంచి సత్య గౌడ్ జ్ఞాపకం వారి కుమారులు కొడకంచి కృష్ణవేణి-శ్రీనివాస్ గౌడ్,మాధవి-రవీందర్ గౌడ్,లతా శ్రీ-నరసింహ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నదాతలు మాట్లాడుతూ..గత సంవత్సరంలాగే శ్రావణమాసంలో స్వామివారి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఈ అవకాశం తమకు తగ్గడం చాలా సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా దాతలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు

కలెక్టర్

అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలి..

జిల్లాలో అంగన్వాడీలు,ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేసే దిశగా కృషి..

గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే

డ్రై డే పటిష్టంగా అమలు చేయాలి..

రామాయంపేటలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్..మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..









**రామాయంపేట,ఆగస్టు02(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దంతిపల్లి గ్రామంలో అంగన్వాడీ ప్రాథమిక పాఠశాల ఇందిరమ్మ ఇండ్లు,పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలను కలెక్టర్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శనివారం రామాయణపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్ ముందుగా దంతిపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా అందుతున్న విద్యా బోధనలను అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రాథమిక పాఠశాలను..ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి. చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ,ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి,లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు.ఇసుక,మొరం ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు..ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మేస్త్రీలతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. దశలవారీగా పూర్తి అవుతున్న నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని,లబ్ధిదారులకు త్వరగా నగదు జమ అయ్యేలా చూడాలన్నారు.గ్రామాలలో ఫ్రైడే డ్రైడే పటిష్టంగా అమలు కావాలని కలెక్టర్ పలు సూచనలు చేస్తూ ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటూ దోమలు పుట్టకుండా-కుట్టకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో సివిక్స్ సబ్జెక్ట్ బోధించుటకు దరఖాస్తుల ఆహ్వానం



**మందమర్రి,ఆగస్టు02(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని మోడల్ పాఠశాలతో పాటు మోడల్ జూనియర్ కళాశాలలో గంటల ప్రాతిపాదికన పిజిటి-సివిక్స్ సబ్జెక్ట్ బోధించుటకు విద్యా అర్హతలు కలిగి,ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎంఏ పొలిటికల్ సైన్స్,బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యా అర్హత జిరాక్స్ కాపీలతో ఈ నెల 5వ తేదీన సాయంత్రం 4 గంటలలోపు తమ దరఖాస్తులను పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో అందజేయాలని ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ కోరారు.

## మహంకాళి సోదరుల ఆధ్వర్యంలో మహంకాళి మాత వార్షికోత్సవ పూజ

**తనకు తెలియకుండా ఆలయంలో పూజలు ఎలా చేస్తారని ప్రశ్నించిన ఆలయ చైర్మన్**





**ఉప్పల్,ఆగస్టు02(సూర్య రేఖ)** ఉప్పల్‌లోని మహంకాళి ఆలయంలో గత 26 సంవత్సరాలుగా మహంకాళి సోదరులు మహంకాళి లక్ష్మణ్ మహంకాళి నర్సింహ,మహంకాళి రాజు ఆలయంలో మహంకాళి మాత వార్షికోత్సవ పూజను నిర్వహిస్తున్నారు.శనివారం ఆలయ చైర్మన్ తెలుకల మోహన్ రెడ్డి,సభ్యులు 15 మంది ఉప్పల్ పోలీసులతో కలిసి వచ్చి కోర్టు ఆదేశాన్ని చూపిస్తూ పూజను ఆపడానికి ప్రయత్నించారు. వారు కోర్టు ఆదేశాన్ని గౌరవించలేదని పూజలను ఆపమని మహంకాళి నరసింహ వాదించి పూజలు కొనసాగించారు.తాము కోర్టు ఆదేశాల మేరకు పూజ నిర్వహిస్తున్నట్లు మహంకాళి సోదరులు తెలిపారు.శ్రీ మహంకాళి దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ తెల్ల కల మోహన్ రెడ్డి మాట్లాడుతూ..తనకు తెలియకుండా ఆలయంలో పూజలు ఎలా చేస్తారని తనకు తెలుపాల్సిన బాధ్యత తమకుందని గుర్తు చేసిన తప్పుతను పూజను ఆపలేదని స్పష్టం చేశారు.కోర్టు ఆదేశాలను తాను ధిక్కరించలేదని స్పష్టం చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో దోస్తుల దినోత్సవం



**మందమర్రి,ఆగస్టు02(సూర్యరేఖ)**పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో దోస్తుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ..ప్రతి యేట ఆగస్టు మొదట ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆ రోజు ఫ్రెండ్షిప్ బ్యాడ్జి కట్టి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చేస్తారని స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలు కానిదని ప్రిన్సిపాల్ తెలిపారు.అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం అని,స్నేహితుల మధ్య ఎటువంటి రహస్యాలు ఉండరాదని అన్నారు.స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరమని అమ్మ,నాన్న,అక్క తమ్ముడు,చెల్లెలు, అన్న మొదలైన బంధాలు ఉంటాయని స్నేహితులను మాత్రం మనమే ఎంచుకుంటామని అన్నారు. పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులు ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టుకొని ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్లు శ్రీ విద్య,ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు,సి బ్యాచ్ ఇన్చార్జి లావణ్య,ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జి నూకల సునిత,తిరుమల,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## పరువాలతో కైపెక్కిస్తున్న ప్రియాంక జవాల్కర్



# షారూఖ్ ఖాన్‌కి నేషనల్ అవార్డ్ .. అల్లు అర్జున్ క్రేజీ రియాక్షన్

శుక్రవారం సాయంత్రం 71వ జాతీయ అవార్డులు ప్రకటించగా, ఇందులో తెలుగు సినిమాలు కూతా సత్తా చాటాయి. వివిధ విభాగాల్లో పలు తెలుగు చిత్రాలు, కళాకారులు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'భగవంత్ కేసరి' అవార్డు గెలుచుకుంది. ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ కేటగిరిలో 'హనుమాన్' చిత్రం ఎంపికైంది. ఉత్తమ బాలనటిగా డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతివేణి (గాంధీ తాత చేటు) ఎంపికయ్యింది. ఉత్తమ గీత రచయిత అవార్డు 'బలగం' సినిమాకు దక్కింది . ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ అవార్డు 'బేబీ' సినిమాకు గాను సాయి రాజేష్ కు గౌరవం దక్కింది. ఉత్తమ గాయకుడిగా పీవీఎన్ఎస్ రోహిత్ (ప్రేమిస్తున్నా పాట) ఎంపికయ్యారు. ఈ అవార్డులు ప్రకటించగానే సినీ పరిశ్రమ నుంచి పలువురు ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు ప్రముఖులు విజేతలకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక తాజాగా అల్లు అర్జున్ 71వ జాతీయ అవార్డుల్లో విజయం సాధించిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు పరిశ్రమకి ప్రాతినిధ్యం వహిస్తూ అవార్డులు గెలిచినవారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన బన్నీ, హిందీ చిత్ర పరిశ్రమలో అవార్డులు పొందినవారిని కూడా అభినందించారు. ఉత్తమ నటుడిగా అవార్డు గెలుచుకున్న షారుక్ ఖాన్ మరియు విక్రాంత్ మస్సే లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. 33 ఏళ్ల కెరీర్‌లో మరో మైలు రాయి చేరిందని, ఇందుకు కారణమైన అట్లీకి కూడా బెస్ట్ విషెస్ అని బన్నీ పేర్కొన్నాడు. విక్రాంత్ మస్సే నటించిన '12%ష్ఠ% ఫెయిల్' తనకు ఎంతో ఇష్టమైన సినిమా అని తెలిపారు. ఉత్తమ నటి అవార్డు అందుకున్న రాణీ ముఖర్జీ కి అభినందనలు చెప్పారు. ఈ మేరకు అల్లు అర్జున్ వరుసగా ట్వీట్లు చేస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు. తెలుగు సినిమా ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలబెట్టిన ఈ అవార్డులు, ఇండస్ట్రీలో అందరికీ గర్వకారణంగా మారాయి. కాగా, బన్నీ కూడా పుష్ప చిత్రానికి గాను నేషనల్ అవార్డ్ అందుకున్న విషయం తెలిసిందే.



# జపాన్‌లో నాగ్ క్రేజ్ మాములుగా లేదు.. ఇప్పుడు అక్కినేని ఫ్యామిలీ చిత్రం రీరిలీజ్‌కి రెడీ..!

బాహుబలి, వంటి సినిమాల రాకతో మన ఇండియన్ సినిమాలకి దేశ విదేశాలలో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా జపాన్‌లో అయితే తెలుగు సినిమా ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే వారు వేలల్లోనే ఉన్నారు. మన సౌత్ హీరోలు రజనీకాంత్, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్,అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి వారికి రోజు రోజుకి ఫ్యాన్ ఫాలోయింగ్ పెరుగుతూ పోతుంది. ఇప్పుడు ఆ లిస్టులో మన కింగ్ నాగార్జున కూడా చేరిపోవడం విశేషం. అక్కడ నాగ్ సినిమాలు ఒక్కటి విడుదల కాకపోయిన కూడా నాగ్‌కి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడడం అందరిని ఆశ్చర్యపరుస్తుంది. ఐదేండ్ల క్రితం రణభీర్ కపూర్, అలియా భట్ జంటగా వచ్చిన భారీ చిత్రం బ్రహ్మాస్త్రలో నాగార్జున ఓ కీలక పాత్ర పోషించాడు. ఈ చిత్రం నాడు జపాన్‌లో విడుదలై మంచి విజయం సాధించిన క్రమంలో హీరో, హీరోయిన్స్‌తో పాటు నాగ్‌కి కూడా ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఇటీవల కుబేర సినిమా ఓటీటీలో రిలీజ్ అవగా ఈ చిత్రాన్ని చూసిన అక్కడి ఫ్యాన్స్ నాగ్ సామ అంటూ ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు. జపనీస్ సంస్కృతిలో 'సామ' అనే పదం దేవుళ్లు, రాజులు వంటి గౌరవనీయుల వారి పేరు పక్కన ఉపయోగిస్తారు. ఇప్పుడు నాగార్జునకు జపాన్ ప్రజలు ఇచ్చే గౌరవం ఎంత స్థాయిలో ఉందో చెప్పేందుకు ఇదే ఒక ఉదాహరణ. జపాన్ ప్రజల్లో నాగార్జునకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ చూసి 'మనం' సినిమాను అక్కడ రీ రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక 'మనం' రీ-రిలీజ్ సందర్భంగా, థియేటర్‌కి వచ్చే జపాన్ అభిమానులతో వర్చువల్ వీడియో కాల్ ద్వారా నాగార్జున మాట్లాడనున్నారు. జూమ్ లేదా గూగుల్ మీట్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇది జపాన్ ఫ్యాన్స్‌కి ఓ మరిచిపోలేని అనుభూతి అవుతుందని చిత్ర బృందం భావిస్తోంది. అయితే ఆగస్ట్ 8న మనం చిత్రాన్ని రీరిలీజ్ చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక 'కుబేర' విజయానంతరం నాగార్జున ఆగస్టు 14న విడుదల కాబోతున్న 'కూలీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాలో ఆయన మాస్ యాక్షన్ లుక్‌లో విలన్ పాత్రలో కనిపించనున్నారు. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే ఈ సినిమాలో ఆయన పాత్ర సూపర్ స్టార్ రజనీకాంత్‌కు ధీటుగా ఉంటుందన్న ప్రచారం టాలీవుడ్‌లో జోరుగా నడుస్తోంది.

# 'కింగ్డమ్' పార్ట్ 2 అద్భుతంగా ఉండబోతుంది

పదేళ్ల క్రితం నేను ఎవరనేది ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు ఈ స్తాయిలో ఉన్నాను. అదే నాకు గొప్ప విషయం. ఇన్ని కోట్ల మందిలో ఈ అవకాశం నాకు మాత్రమే దొరికింది. అది చాలు. ఈ స్థాయికి వచ్చినందుకు ఏదో ఒకటి చేయకపోతే అర్థం ఉండదు. అందుకే అర్జున్ రెడ్డికి వచ్చిన బెస్ట్ యాక్టర్ అవార్డుని వేలానికి వేసి ఓ మంచి పనికి ఉపయోగించాను. నెగెటివిటీని నేను పట్టించుకోను. నా చుట్టు ఉన్నవారితో పాటు అభిమానుల్లోనూ పాజిటివిటీ నింపాడానికే ప్రయత్నిస్తాను' అన్నారు హీరో విజయ్ దేవరకొండ. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'కింగ్డమ్' జులై 31న విడుదలై మంచి టాక్‌తో దూసుకెళ్తుంది. ఈ నేపథ్యంలో ఆయన తాజాగా మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. కింగ్డమ్ సినిమాకు వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాలలో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు, అభిమానులు ఈ సినిమాపై కురిపిస్తున్న ప్రేమనే నా దృష్టిలో బెస్ట్ కాంప్లిమెంట్. వాళ్ళకి సినిమా నచ్చడం ఎక్కువ సంతృప్తిని ఇస్తుంది. చాలా రోజుల తరువాత అభిమానుల కళ్ళల్లో ఆనందాన్ని చూశాను. మొదటి షో పూర్తవ్వగానే చాలామంది ఫోన్లు చేసి 'మనం హిట్ కొట్టినం' అని చెప్తుంటే మాటల్లో చెప్పలేనంత ఆనందం కలిగింది. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగింది. గౌతమ్(దర్శకుడు) కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు. ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించుకున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,